జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 4 సంచిక 345 | హైదరాబాద్, అక్టోబరు 05 మంగళవారం 2021 | 8 పేజీలు | వెల : 5.00

# జూడాలే రిమ్స్‌కు దిక్కు..!




అదిలాబాద్, అక్టోబరు 04, ప్రజాపాలన ప్రతినిధి:రిమ్స్‌లో కొంతమంది వైద్యుల తీరు మారడం లేదు గిరిజన మరణాలు తగ్గించాలనే ఉద్దేశంతో దివంగత ముఖ్యమంత్రి 2008లో రూ.125 కోట్లతో రాజీవ్ గాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (రిమ్స్)ను ఏర్పాటు చేశారు. 500 పడకలతో ఈ ఆస్పత్రిని నిర్మించారు. కార్పొరేట్ వైద్యం అందుతుందని భావించిన ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు అందడం లేదు. జ్వరం, చిన్నపాటి రోగాలు తప్పా గుండెనొప్పి, క్యాన్సర్ తదితర వ్యాధుల చికిత్స కోసం నాగ్‌పూర్, యావత్‌మాల్, హైదరాబాద్, తదితర ప్రాంతాలకు రెఫర్ చేస్తున్నారు. గుండెనొప్పితో రిమ్స్‌లో చేరిన కన్జర్వేటర్ ఫారెస్టుకు సరైన వైద్యం అందక ఆస్పత్రిలోనే మృతిచెందిన సంఘటనలు అనేకం. జూనియర్ డాక్టర్లతోనే నెట్టుకొస్తున్నారు. పేదలకు మెరుగైన వైద్యసేవలు అందకపోవడంతో వారు ప్రైవేట్ వైపు మొగ్గు చూపుతూ ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నారు. రిమ్స్ ఆస్పత్రి ఆవరణతో పాటు వార్డులన్నీ కంపు కొడుతున్నాయి. మరుగుదొడ్లు సరిగా లేవు. చెత్తాచెదారం శుభ్రం చేయకపోవడంతో దుర్గంధం వెదజల్లుతోంది. రిమ్స్ ఆస్పత్రికి వెళ్లిన వారు ముక్కున వేలుసుకొని, మూతికి గుడ్డ పెట్టుకొని వెళ్లాల్సిన పరిస్థితి. ఆస్పత్రిలో రోగులను చూడటానికి వచ్చిన వారి బంధువులు రోగాల భారీన పడాల్సి వస్తుందని చర్చించుకుంటున్నారు. పారిశుధ్యం కోసం నెలకు లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నా ఫలితం మాత్రం కానరావడం లేదు. ఈ విషయమై రిమ్స్ డైరెక్టర్ కరుణాకర్, రిమ్స్ సూపరింటెండెంట్‌ను ఫోన్ ద్వారా సంప్రదించగా వారు స్పందించ లేదు. రిమ్స్‌లో పనిచేసే వైద్యులు (మిగతా 2లో..)

# తెలంగాణపై కేంద్రం చిన్న చూపు..

### అసెంబ్లీ వేదికగా నిప్పులు చెరిగిన సీఎం కేసీఆర్..



హైదరాబాద్, అక్టోబరు 04, ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణలో పర్యాటక అభివృద్ధిపై కేంద్రం చిన్నచూపు చూస్తోందన్నారు సీఎం కేసీఆర్. పద్మశ్రీ అవార్డులకు అర్హులు ఎవరూ లేరా అని ప్రశ్నించారు. చిన్న ఎయిర్‌పోర్టులను అభివృద్ధి చేయాలని డిమాండ్ చేసి ఆరున్నరేళ్లయినా పట్టించుకోవడం లేదన్నారు. మరోవైపు రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధిపై ప్రత్యేక కమిటీ వేస్తామన్నారు సీఎం కేసీఆర్. తెలంగాణ పట్ల కేంద్ర నిర్లక్ష్య వైఖరిపై ముఖ్యమంత్రి కేసీఆర్ మండిపడ్డారు. తెలంగాణను కేంద్రం చిన్నచూపు చూస్తోందని సీఎం ధ్వజమెత్తారు. శాసనసభలో ప్రశ్నోత్తరాల సందర్భంగా ప్రపంచ వారసత్వ కట్టడంగా రామప్ప దేవాలయం మంత్రి శ్రీనివాస్ గౌడ్ సమాధానం ఇచ్చిన అనంతరం సీఎం కేసీఆర్ తెలంగాణ పర్యాటకంపై మాట్లాడారు. టూరిజంతో పాటు ఇతర విషయాల్లో కేంద్రం తెలంగాణను పట్టించుకోవడం లేదన్నారు. తెలంగాణ చాలా ఉజ్వలమైన సంస్కృతి, చరిత్ర, సంప్రదాయాలు.. గొప్ప కళలతో కూడుకున్న ప్రాంతం 58 సంవత్సరాలు (మిగతా 2లో..)

## హుజురాబాద్‌లో...

# టీఆర్ఎస్‌కు మరో టెన్షన్

- ఒకేసారి 200 మంది నామినేషన్లు వేసేందుకు ర్యాట్లుహుజురాబాద్‌లో
- హుజురాబాద్‌లో పొలిటికల్ హీట్
- టీఆర్ఎస్‌కు చెక్ పెట్టేందుకు రిటైర్డ్ ఉద్యోగుల నిరసన




హుజురాబాద్, అక్టోబరు 04, ప్రజాపాలన ప్రతినిధి: హుజురాబాద్ ఉపఎన్నిక రాష్ట్రవ్యాప్తంగా పొలిటికల్ హీట్ రేపుతోంది. అధికార, విపక్ష పార్టీలతో పాటు వివిధ విద్యార్థి, ఉద్యోగ సంఘాల నేతలు సైతం నామినేషన్లు వేసేందుకు సిద్ధమవుతున్నారు. నిరుద్యోగుల సమస్యలను ప్రస్తావిస్తూ 200 మంది నిరుద్యోగులతో నామినేషన్లు వేయించేందుకు వైఎస్సార్ టిపి సన్నాహాలు చేస్తుండగా, తమ ఉద్యోగాలకు ఎసరుపెట్టేలా అసెంబ్లీ సీఎం కేసీఆర్ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఉపాధిహామీ ఫథకం క్షేత్ర (మిగతా 2లో..)



## తీన్మార్ మల్లన్నకు.. బారీ ఊరట

హైదరాబాద్, అక్టోబరు 04, ప్రజాపాలన ప్రతినిధి:క్యూ న్యూస్ యూట్యూబ్ ఛానల్ అధినేత, జర్నలిస్ట్ తీన్మార్ మల్లన్నకు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. మల్లన్న భార్య మాతమ్మ వేసిన పిటిషన్‌పై నేడు హైకోర్టు విచారణ చేపట్టింది. తీన్మార్ మల్లన్నపై ఒకే కారణంతో పోలీసులు అనేక కేసులు నమోదు చేయడంపై ఉన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆయనపై మరో కేసు నమోదు చేయాలన్నా, ఏదైనా కేసులో మళ్లీ అరెస్ట్ చేయాలన్ని పోలీసులు డీజీపీ అనుమతి తప్పక (మిగతా 2లో..)

# వైద్యశాస్త్రంలో ఇద్దరికి నోబెల్ బహుమతి



స్టాక్‌హోం, అక్టోబరు 04, ప్రజాపాలన ప్రతినిధి: ప్రపంచంలోనే అత్యున్నత పురస్కారమైన నోబెల్ బహుమతి వైద్యశాస్త్రంలో విశేష సేవలందించినందుకు ఈసారి ఇద్దరిని వరించింది. అమెరికాకు చెందిన డేవిడ్ జూలియస్, అర్డెమ్ పటాపౌటియన్‌లు సంయుక్తంగా ఈ పురస్కారానికి ఎంపికయ్యారు. ఉష్ణ గ్రాహకాలు, శరీర స్పర్శపై వీరు చేసిన పరిశోధనలకు నోబెల్ బహుమతి ఇస్తున్నట్లు నోబెల్ జ్యూరీ వెల్లడించింది.'మానవ నాడీ వ్యవస్థలో ఉష్ణము, చలి, స్పర్శ వంటి సంకేతాలు ఎలా ప్రారంభమవుతాయనే విషయాన్ని ఈ ఇద్దరు శాస్త్రవేత్తల ఆవిష్కరణలు స్పష్టంగా వివరించాయి. ఈ ఆవిష్కరణలు ఎన్నో శరీరక వ్యవస్థలు, వ్యాధుల పరిస్థితులను తెలుసుకోవడంలో ఎంతో కీలకమైనవి' అని నోబెల్ జ్యూరీ అభిప్రాయపడింది. (మిగతా 2లో..)

# కువైత్‌ను వీడుతున్న భారతీయులు



కువైత్, అక్టోబరు 04, ప్రజాపాలన ప్రతినిధి: బతుకుతెరువు కోసం కువైత్ వెళ్లిన అనేక మంది భారతీయులు స్వదేశానికి తిరిగొచ్చేస్తున్నారు. ఈ ఏడాది తొలి మూడు నెలల్లో మొత్తం 67,800 మంది విదేశీ కార్మికులు కువైత్‌ను వీడితే అందులో దాదాపు 21 వేల మంది భారతీయులే. ఉద్యోగాల్లో కువైత్ వాసులకే పెద్దపీట వేయాలన్న ప్రభుత్వావిధానానికి కరోనా సంక్షోభం తోడవడంతో అనేక కంపెనీలు తమ వర్కర్లకు లేఆఫ్ ఇచ్చేశాయి. ఫలితంగా.. సంపాదన కోల్పోయిన అనేక మంది భారతీయులు స్వదేశానికి తిరిగొచ్చేందుకు మొగ్గు చూపుతున్నారు. అక్కడి లేబర్ మార్కెట్ పరిస్థితులపై జరిగిన ఓ సర్వేలో..గతేడాది మార్చి నుంచి ఇప్పటివరకూ 2 లక్షల మంది వర్కర్లు తమ స్వదేశాలకు తరలిపోయినట్టు వెల్లడైంది. దీనికి తోడు..అక్కడి ప్రభుత్వ మానవవనరుల నిర్వహణ శాఖ తీసుకున్న కొన్ని నిర్ణయాలు కూడా విదేశీ వర్కర్లపై ప్రతికూల ప్రభావం చూపించాయి. కనీసం యూనివర్శిటీ డిగ్రీ లేదా డిప్లోమా లేని 60 ఏళ్లు పైబడిన వారి వీసాలు (మిగతా 2లో..)

## సాగు చట్టాలపై స్టే విధించాం..

# ఇంకా ఈ నిరసనలేమిటి..?

### రైతు సంఘాలను ప్రశ్నించిన సుప్రీం కోర్టు



దిల్లీ,అక్టోబరు 04, ప్రజాపాలన ప్రతినిధి: కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన వ్యవసాయ చట్టాలపై ఇప్పటికే స్టే విధించామని.. అవి అమలులో లేనప్పుడు ఈ నిరసనలు తెలియజేయడం ఏమిటని భారత అత్యున్నత న్యాయస్థానం రైతు సంఘాలను ప్రశ్నించింది. అంతేకాకుండా సాగు చట్టాల చెల్లుబాటును సవాలు చేస్తూ కోర్టును ఆశ్రయించిన అనంతరం మళ్లీ నిరసనలు చేస్తామనే ప్రశ్న ఎందుకు ఉత్పన్నమవుతోందని అడిగింది. సాగు చట్టాలను వ్యతిరేకిస్తూ దిల్లీలోని జంతర్ మంతర్ వద్ద శాంతియుత 'సత్యాగ్రహం' చేపట్టేందుకు అనుమతి ఇచ్చేలా అధికారులను ఆదేశించాలని కోరుతూ రైతు సంఘాలు సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశాయి. వీటిని విచారణను చేపట్టిన జస్టిస్ ఏఎం ఖాన్విల్కర్, జస్టిస్ సీటీ రవికుమార్‌లతో కూడిన సుప్రీం ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. రైతు సంఘాలు వేసిన పిటిషన్ విచారణ సందర్భంగా (మిగతా 2లో..)

Ph : 040-23233989
SNEHA MACS Ltd.
"THE SNEHA MUTUALLY AIDED CO-OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED."
SNEHA MACS
SNEHA CLUB
E-mail : info.hyd@snehamacsltd.com
Visit us : www.snehamacsltd.com
బహుజన బ్యాంకు నిర్మాణం కోసం
రండి.. కదలి రండి...!
బహుజన ఆర్థికాభివృద్ధితోనే కులరహిత సమాజం ఏర్పడుతుంది. - డా॥ బి.ఆర్. అంబేడ్కర్
గత 12 సం॥లగా డిపాజిట్ హోల్డర్లకు అధిక వడ్డీని ఇస్తూ...
30 వేల కుటుంబాలకు ఆర్థిక పరమైన సేవలను అందిస్తూ..
విజయవంతంగా ప్రగతిని సాధిస్తున్నాం.
SNEHA MACS LTD. SINCE 12 YEARS SUCCESSFUL
SNEHA GROUP OF ORGANISATIONS SNEHA CLUB 20 YEARS CELEBRATIONS
బహుజనులకు విజ్ఞప్తి
మీరు స్నేహ మాక్స్‌లో సభ్యులుగా చేరండి.
డిపాజిట్స్ చేయండి అధిక వడ్డీని పొందండి.
తోటి పేద బహుజనులకు సహరించండి.
స్నేహ పెన్షన్ స్కీమ్‌లో చేరండి
సంవత్సరానికి 11% వడ్డీ చొప్పున
ఒక లక్ష డిపాజిట్ పై రూ. 11,000/- పొందండి.
నెలవారి వడ్డీ కూడా పొందే సౌకర్యం.
మీ డిపాజిట్ 7 సం.లో రెట్టింపు
బహుజన బ్యాంకు నిర్మాణంలో భాగస్వామ్యంకై
రండి... కదలిరండి...!
జై ఫూలే జై భీమ్ జై బహుజన జై భారత్
Sn. డా॥ కె. శివ భాగ్యారావు బహుజన IRS - vrs
ఫౌండర్ & ఛైర్మన్
సంప్రదించండి
హైదరాబాద్ 7660027682 7842106355
పొన్నూరు 998991763
విజయవాడ 9000621111
తిరుపతి 9440077239
విశాఖపట్నం 0891-2791205 7660027696

# ఇంకా ఈ రసనలేమిటి..?

(మొదటి పేజీ తరువాయి)

ఉత్తరప్రదేశ్ లఖింపూర్ ఖేరీలో చోటుచేసుకున్న హింసాత్మక ఘటనను అటార్నీ జనరల్ కేకే వేణుగోపాల్ కోర్టు ముందు ప్రస్తావించారు. దీనిపై స్పందించిన సుప్రీం ధర్మాసనం.. అలాంటి ఘటనలు జరిగినప్పుడు మాత్రం ఎవ్వరూ బాధ్యత వహించరని అభిప్రాయపడింది. ఏదైనా విషయంపై ఒకసారి అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించిన తర్వాత.. మళ్లీ అదే సమస్యపై వీధుల్లోకి వచ్చి నిరసనలు తెలియజేస్తామంటే వీలుకాదని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు విన్నవించారు. వాదనలు విన్న సుప్రీం ధర్మాసనం ఈ కేసు తదుపరి విచారణ అక్టోబర్ 21న చేపడుతామని పేర్కొంది. వీటితో పాటు వ్యవసాయ చట్టాల చెల్లుబాటును సవాలు చేస్తూ రాజస్థాన్ హైకోర్టులో రైతు సంఘాలు దాఖలు చేసిన పిటిషన్‌ను కూడా తమకే బదిలీ చేసుకొని విచారిస్తామని సుప్రీం ధర్మాసనం పేర్కొంది.

ఇదిలాఉంటే, వ్యవసాయ చట్టాలను వ్యతిరేకిస్తూ రైతు సంఘాలు గడిచిన 11 నెలలుగా దిల్లీ సరిహద్దుల్లో ఆందోళనలు కొనసాగిస్తున్నాయి. తాజాగా దిల్లీ నగరంలో జంతర్ మంతర్ వద్ద శాంతియుత సత్యాగ్రహం చేపట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయి. ఇందులో కనీసం 200 మంది రైతులు పాల్గొనేందుకు అవసరమైన స్థలానికి అనుమతి ఇచ్చేలా అధికారులను ఆదేశించాలంటూ 'కిసాన్ మహాపంచాయత్' సుప్రీంకోర్టును ఆశ్రయించింది.

## తీన్మార్ మల్లన్నకు.. బారీ ఊరట

(మొదటి పేజీ తరువాయి)

తీసుకోవాలని ఆదేశించింది. తీన్మార్ మల్లన్నపై కేసుల విచారణ ఇకపై డీజీపీ పర్యవేక్షణలోనే చేపట్టాలని హైకోర్టు ఆదేశాలు జారీచేసింది. కేసు నమోదు చేశాక 41 సీఆర్పీసీ కింద నోటీసులు ఇచ్చాకే విచారణ చేయాలని హైకోర్టు స్పష్టం చేసింది. తీన్మార్ మల్లన్నపై ఉన్న 35 కేసులకు సంబంధించి న్యాయవాది దిలీప్ సుంకర వాదనలు వినిపిస్తున్నారు. మల్లన్న బెయిల్ పిటిషన్‌పై నేడు మరోసారి వాదనలు వినిపించనున్నట్లు ఆయన తెలిపారు.

## సిరిపురంలో మినీ పార్క్ ఏర్పాటు చేయాలి

### మర్పల్లి ఎంపిడిఓ వెంకట్రామ్ గౌడ్



వికారాబాద్ బ్యూరో 04 అక్టోబర్ ప్రజాపాలన : ఎన్ఆర్ఈజీఎస్ కింద 5 ఎకరాలలో 15 వేల మొక్కలు నాటాలని మర్పల్లి ఎంపీడీవో వెంకట్రామ్ గౌడ్ సూచించారు. సోమవారం మర్పల్లి మండల పరిధిలోని సిరిపురం గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్కు నిర్మాణానికి 26 లక్షల 90 వేల రూపాయలు నిధులు మంజూరు అయ్యాయని స్పష్టం చేశారు. ఈ నిధులను ఉపాధి హామీ కూలీలకు రోడ్డు నిర్మాణానికి మొక్కలు నాటుటకు సాసర్ గుంతల నిర్మాణానికి పిచ్చి మొక్కల తొలగింపు వాచ్ అండ్ వార్డ్ పేమెంట్ కు వినియోగించాలని పేర్కొన్నారు. మినీ పార్క్ లో పిల్లలు ఆడుకోవడానికి ఆట వస్తువులు తదితర సామాగ్రిని ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిరి పురం గ్రామ సర్పంచ్ మల్లయ్య ఎంపీపీ బట్టు లలిత రమేష్ ఎంపీవో సోమలింగం ఏపీవో అంజిరెడ్డి కార్యదర్శి నాగయ్య టి ఏ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామస్థులు అందరు వ్యాక్సినేషన్ తీసుకోవాలి

### పెండ్లిమడుగు గ్రామ సర్పంచ్ కెరెల్లి బుచ్చిరెడ్డి



వికారాబాద్ బ్యూరో 04 అక్టోబర్ ప్రజా పాలన : గ్రామస్తుల ఆరోగ్యం పరిరక్షణ లక్ష్యంగా వ్యాక్సినేషన్ వేస్తున్నామని గ్రామ సర్పంచ్ కెరెల్లి బుచ్చిరెడ్డి అన్నారు. సోమవారం వికారాబాద్ మండల పరిధిలోని పెండ్లిమడుగు గ్రామంలో గ్రామస్తులకు ఏఎన్ఎం అరుణకుమారి ఆధ్వర్యంలో వ్యాక్సినేషన్ వేసే కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉంటేనే గ్రామ అభివృద్ధి చెందుతుందని స్పష్టం చేశారు గ్రామ ప్రజలందరూ శ్రమ అనుకోకుండా ప్రతి ఒక్కరు వ్యాక్సినేషన్ తీసుకోవాలని హితవు పలికారు వ్యాక్సినేషన్ తీసుకునేందుకు ఎవ్వరూ కూడా నిరాసక్తత చేయరాదని వివరించారు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ వ్యాక్సినేషన్ తీసుకొని మీ కుటుంబానికి రక్షణగా అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంజీవ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రియాంక గాంధీ అరెస్టుకు.. తెలంగాణలో నిరసన సెగలు



హైదరాబాద్ అక్టోబర్ 4 ప్రజాపాలన ప్రతినిధి : మరణించిన రైతు కుటుంబాలను పరామర్శించడానికి వెళుతున్న ప్రియాంక గాంధీని సీతాపూర్ లో ఉత్తర ప్రదేశ్ పోలీసులు అరెస్టు చేయడాన్ని తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ తీవ్రంగా ఖండిచారు. ఉత్తర ప్రదేశ్ లో ప్రియాంక గాంధీ అరెస్టుకు నిరసనగా తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోమవారం నాడు హైదరాబాదులో పెద్ద ఎత్తున నిరసన మరియు ధర్నా కార్యక్రమాలు చేపట్టారు. రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు, ఇంచార్జీ కోఆర్డినేటర్ మరియు యాదాద్రి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి, వరలక్ష్మీ,మస్రత్ షబానా, ప్రభా లక్ష్మి మరియు వివిధ జిల్లాల నుంచి మహిళా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధిక పాల్గొన్నారు.

# వైన్ షాపుల ఏర్పాటులో ఆరెకటికలకు 20 శాతం రిజర్వేషన్లు కల్పించాలి: ఆరెకటికె జిల్లా అధ్యక్షుడు బన్సీలాల్



వికారాబాద్ బ్యూరో 04 అక్టోబర్ ప్రజాపాలన : రాష్ట్రంలో త్వరలో ఏర్పాటు చేయనున్న వైన్ షాపుల కేటాయింపులలో ఆరెకటికలకు 20 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు బన్సీలాల్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక కూరగాయల మార్కెట్లో నిర్వహించిన ర్యాలీలో ఆయన మాట్లాడుతూ, మా పూర్వీకుల కాలం నుండి ఆరెకటిక కులస్తులు మాంసంతో పాటు సారా విక్రయించి జీవనం కొనసాగించేవారన్నారు. ఇప్పటికీ చాలా గ్రామాల్లో ఆరెకటిక కులస్తులను సారోళ్లుగా పిలుస్తారని గుర్తు చేశారు. కాగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం సారా విక్రయాలను పూర్తిగా నిషేధించిందని అన్నారు. దీంతో సారా విక్రయించుకుని జీవనం సాగించే కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత కాలంలో మాంసం విక్రయాలలో అన్ని కులాల వారు భాగస్వాములవుతున్నారని, దీంతో ఆరెకటిక కులస్తులు మరింత దీనస్థితికి చేరుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వైన్ షాపులు ఏర్పాటులో గౌడ కులస్తులు, ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్ ఇచ్చినట్లుగా ఆరెకటిక కులానికి చెందిన వారికి కూడా 20 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. మున్సిపల్ కౌన్సిలర్ హెచ్. సురేష్ మాట్లాడుతూ, ఆరెకటికల కోసం ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆరెకటికల జీవన ప్రమాణాలు పెంచడం కోసం ఆరెకటిక బంధు పథకాన్ని అమలు చేయ్యాలని ప్రభుత్వాన్ని కోరారు. పెద్దముల్ మాజీ ఎంపీటీసీ సభ్యుడు విద్యాసాగర్ మాట్లాడుతూ ఆరెకటిక కులస్తుల కోసం ప్రత్యేకంగా డబుల్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కుల పెద్దలు హీరేకార్ నర్సింగ్ రావు, మనోహర్, నాగేందర్, సురేష్, ప్రశాంత్, శ్రీధర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## 438 కిలోమీటర్లు దూరం నిర్విరామంగా పని చేసిన కమల కుటుంబ సభ్యులకు ఆత్మీయ సత్కారం



బాలాపూర్: అక్టోబర్4, ప్రజాపాలన (ప్రతినిధి): ఇదే ఊపును భవిష్యత్తులో కొనసాగించాలని బీజేపీ శ్రేణులకు బండి సంజయ్ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర బీజేపీ సేనాని బండి సంజయ్ కుమార్ ప్రజా సంగ్రామ యాత్ర తోలి దశ ముగియనందున భాజపా నాయకులు నాగోల్ శుభం ఫంక్షన్ హాల్ లో... ఆత్మీయ సన్మాన సభకు సోమవారం ఘన స్వాగతం పలికారు. ప్రజా సంగ్రామ యాత్రలో 36 రోజులు, 438 కిలోమీటర్ల దూరం నిర్విరామంగా పని చేసిన కమలం కుటుంబ సభ్యులకు ఆత్మీయ సత్కారం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా బండి సంజయ్ కుమార్, మంత్రి శ్రీనివాస్ హాజరయ్యారు. పాదయాత్ర అనుభవాలను అందరితో కలిసి పంచుకున్నారు. బండి సంజయ్ మాట్లాడుతూ.... పాదయాత్రలో మహిళలు సైతం ఎండనకవాననక తనతో పాదయాత్ర చేయటంపై హర్షం వ్యక్తం చేశారు. ఇది ఊపును భవిష్యత్తులో కొనసాగించి గడిల పాలనను బద్దలు కొట్టి బీజేపీ జెండా ను గోల్కొండ పై ఎగిరేద్దామని బిజెపి శ్రేణులకు పిలుపునిచ్చారు. వారి కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేకంగా సంజయ్ తో ఫోటోలు దిగి ఉత్సాహం నింపారు. ఈ ఆత్మీయ సత్కారంలో యాత్ర ప్రముఖ్ లతోపాటు సంగ్రామ సేన, అన్ని విభాగాల్లో పని చేసిన వారందరికీ చిరు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు యాదవ్, పలువురు బిజెపి శ్రేణులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి గుడిలో గుప్త నిదులకు తవ్వకాలు..





ఇబ్రహీంపట్నం, అక్టోబరు 04, ప్రజాపాలన ప్రతినిధి: లిగుప్తనిధుల తవ్వకాలు కాగజ్ గట్ గ్రామంలో రంగారెడ్డి జిల్లా మంచాల మండలంలోని కఘజ్ ఘాట్ గ్రామంలో వెంకటేశ్వర స్వామి గుడిలో గుప్త నిదులకు తవ్వకాలు..గుడి గేట్ ధ్వసం హుండీ పగలగొట్టి డబ్బులు ఎత్తుకెలిన గుర్తుతెలియని దుండగులు. గర్భగుడి



లోపల టైల్స్ పగులగొట్టిన దుండగులుఅతి పురాతనమైన వెంకటేశ్వర స్వామి ఆలయం కావడంతో గుప్త నిధులు ఉంటాయని నమ్మకంతో ఈ ఉదంతం కు పాల్పడిన దుండగులు వెతికి పట్టుకొని అరెస్టు చేయాలని గ్రామ సర్పంచ్ అండాలు అన్నారు. ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న మంచాల పోలీసులు. ఈ కార్యక్రమంలో కాగజ్ గట్ సర్పంచ్ అండాలు వెంకటేష్ ఉప సర్పంచ్ దాన్నే ఐలయ్య. కో ఆప్షన్ నెంబర్ అంజయ్య. డైరెక్టర్ పంది రమేష్. వార్డు మెంబర్ జగదీష్. బాత్క పరమేష్. గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మాతృదేవోభవ డా.గట్టు గిరి సేవా కార్యక్రమలకు అభిష్టి సేవా పురస్కారం అందజేత



బాలాపూర్: అక్టోబరు 04, ప్రజాపాలన ప్రతినిధి: బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోనీ నాదర్గుల్ గ్రామంలో ఉన్నటువంటి మాతృదేవోభవ అనాధ ఆశ్రమ వ్యవస్థాపకులు గట్టగిరి మతిస్థిమితం లేని వారికి సేవాకార్యక్రమలను నిర్వహిస్తు.. కొవిడ్-19 విపత్కర పరిస్థితుల్లో లాక్ డౌన్ కారణంగా ఉపాధి దొరకకపోవడ ఆకలితో అలమటిస్తున్న అనాధలు,నిరాశ్రయులు,వృద్ధులకు,నిరుపేదలకు ఆహారం,నిత్యావసర సరుకుల తోపాటు మెడిసిన్ ను అందించి, వారికి సేవా కార్యక్రమాలు నిర్వహించిన మాతృదేవోభవ అనాధ ఆశ్రమ వ్యవస్థాపకుడు గట్టు గిరి సేవాలను గుర్తించి అభిష్టి ఫౌండేషన్ ఫౌండర్ వినీల్ రెడ్డి ఆధ్వర్యంలోహైదరాబాద్,గచ్చిబౌలి, శాంతి సరోవర్ ఆడిటోరియంలో అభిష్ట సేవా అవార్డు ను పురస్కారం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు (ఐఏఎస్) రామచంద్రుడు తేజవత్, స్పెషల్ రిప్రజింటేటివ్ తెలంగాణ, ఉప్పల శ్రీనివాస్ గుప్త తెలంగాణ టూరిజం కార్పొరేషన్ చైర్మెన్ పాల్గొని వారి చేతుల మీదుగా "అభిష్టి సేవా పురస్కారం"అవార్డు ను అందజేసి, గట్టు గిరి ని పలువురు అభినందించారు. గట్టు గిరి మాట్లాడుతూ...... అభిష్టి సేవా పురస్కారాన్ని అందుకోవడం చాల సంతోషంగా ఉందినీ అన్నారు. భవిష్యత్తులో మరింత మంది అభాగ్యులకు,అనాధలకు సేవాకార్యక్రమలను అందిస్తానని అన్నారు. పెద్దలకు ఆత్మీయులకు మాతృదేవోభవ అనాధ ఆశ్రమ తరపున నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నానీ అన్నారు.

# వాట్సాప్, ఫేస్‌బుక్ సేవలకు అంతరాయం!

ఇంటర్నెట్ డెస్క్: ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ సేవలకు అంసోమవారం రాత్రి తరాయం ఏర్పడింది. ప్రపంచవ్యాప్తంగా ఈ సేవలు అర్ధాంతరంగా నుంచి నిలిచిపోయాయి. భారత్‌తో పాటు ఇతర దేశాల్లోనూ యూజర్లు ఈ సమస్య ఎదుర్కొంటున్నారు. వాట్సాప్ నుంచి సందేశాలు వెళ్లడం, రావడం పూర్తిగా నిలిచిపోయాయి. ఫేస్‌బుక్, ఇన్‌స్టాలో సైతం ఫీడ్ రీఫ్రెష్ అవ్వడం లేదు. దీంతో పలువురు యూజర్లు ఇతర సామాజిక మాధ్యమాల వేదికగా వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టా పనిచేయడం లేదంటూ పోస్టులు పెడుతున్నారు. సేవలకు అంతరాయం ఏర్పడడంపై ఫేస్‌బుక్ స్పందించింది. "క్షమించాలి. ఏదో తప్పిదం జరిగింది. దానిపై మేం పనిచేస్తున్నాం. సమస్యను అతి త్వరలో పరిష్కరిస్తాం" అని పేర్కొంది. వాట్సాప్ సేవల్లో అంతరాయం ఏర్పడినట్లు తమ దృష్టికి వచ్చినట్లు వాట్సాప్ సైతం ట్వీట్ చేసింది. త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామని తెలిపింది. వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ కూడా ఫేస్‌బుక్‌కు చెందినవే కావడం గమనార్హం. భారత్‌లో ఫేస్‌బుక్‌కు 41 కోట్ల మంది యూజర్లు ఉండగా.. 53 కోట్ల మంది వాట్సాప్‌ను వినియోగిస్తున్నారు. 21 కోట్ల మంది ఇన్‌స్టాను వాడుతున్నారు.

# జూడాలే రిమ్స్ కు దిక్కు..!

(మొదటి పేజీ తరువాయి)

సమయపాలన పాటించడం లేదు. ఉదయం 9 నుంచి సాయంత్రం 4గంటల వరకు విధులు నిర్వహించాలి. కానీ కొంతమంది వైద్యులు ఆలస్యంగా రావడమే కాకుండా మధ్యాహ్నమే ఇంటిబాట పడుతున్నారు. ఈ విషయం రిమ్స్ అధికారులకు, జిల్లా అధికారులకు తెలిసినా చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. మధ్యాహ్నం నుంచి ప్రైవేట్ క్లినిక్‌లు నిర్వహిస్తూ డబ్బులు దండుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. రిమ్స్‌లో సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ ఉన్నప్పటికీ ఏమాత్రం ప్రయోజనం లేదు. కొంతమంది వైద్యులు విధులకు హాజరుకానప్పటికీ వేతనాలు పొందుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. రిమ్స్ ఆస్పత్రి జూనియర్ వైద్యులతోనే కొనసాగుతుందంటే అతిశయోక్తి కాదు. ఎమర్జెన్సీతో పాటు అన్ని వార్డుల్లో ఉదయం నుంచి రాత్రి వరకు జూనియర్ డాక్టర్లే విధులు నిర్వహిస్తున్నారు. శిక్షణలో ఉన్న వీరు రోగులకు పూర్తిస్థాయిలో వైద్యసేవలు అందించలేకపోతున్నారనే విమర్శలు ఉన్నాయి. అత్యవసర పరిస్థితుల్లో ఉంటే రోగి పరిస్థితిని సీనియర్ వైద్యుడికి ఫోన్ ద్వారా విన్నవించి ఎలాంటి వైద్యం అందించాలి అనే వివరాలను తెలుసుకుంటున్నారు. రాత్రి వేళల్లో కనీసం ఒకరిద్దరు సీనియర్ వైద్యులు కూడా ఉండటం లేదు. రాత్రి డ్యూటీలో ఉండాల్సిన వైద్యులు ఇంటి వద్ద ఉండడంతో అత్యవసర సమయంలో వైద్యుడి ఇంటికి వాహనాన్ని పంపించి వారిని రిమ్స్‌కు తీసుకొస్తున్నారు. కొన్నేళ్లుగా రిమ్స్ ఆస్పత్రితో పాటు వైద్య కళాశాలలో పోస్టుల ఖాళీలు వెక్కిరిస్తున్నాయి. దీంతో రోగులకు నాణ్యమైన వైద్యసేవలు అందకపోగా మెడికోలకు సైతం సరైన రీతిలో విద్యాబోధన జరగడం లేదనే ఆరోపణలున్నాయి. రిమ్స్‌కు మొత్తం 151 పోస్టులు మంజూరు ప్రస్తుతం 95 మంది వైద్యులు మాత్రమే పనిచేస్తున్నారు. 56 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ప్రొఫెసర్ పోస్టులు 21కి ఏడుగురు పనిచేస్తుండగా, 14 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అసోసియేట్ ప్రొఫెసర్ 30 పోస్టులకు 15 మంది పనిచేస్తుండగా, మరో 15 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అసిస్టెంట్ ప్రొఫెసర్ 41 పోస్టులకు గాను 34 పనిచేస్తున్నారు. 7 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అదేవిధంగా ట్యూటర్ పోస్టులు 59కి 39 మంది విధులు నిర్వహిస్తున్నారు. మరో 20 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. సెప్టెంబర్ 14న జెడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్ధన్ రిమ్స్ఆస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆ సమయంలో ఒకరిద్దరు వైద్యులు తప్పా ఎవరూ అందుబాటులో లేరు. వైద్యులు విధులను విస్మరించి ప్రైవేట్ క్లీనిక్‌లు నిర్వహిస్తున్నారని తమ దృష్టికి వచ్చినట్లు చెప్పారు. ఈ విషయం జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. రిమ్స్ ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశం ఎందుకు నిర్వహించడం లేదని సూపరింటెండెంట్‌ను ప్రశ్నించారు.

## వైద్యశాస్త్రంలో ఇద్దరికి నోబెల్ బహుమతి..

(మొదటి పేజీ తరువాయి)

రోజువారీ జీవితంలో ఈ అనుభూతులను చాలా తేలికగా తీసుకుంటాం.. కానీ, ఉష్ణోగ్రత, పీడనాన్ని గ్రహించడానికి నరాలు ఎలా ప్రేరేపించబడతాయనే ప్రశ్నలకు తాజాగా ఈ ఇద్దరు శాస్త్రవేత్తలు సమాధానాన్ని కనుగొన్నారని నోబెల్ జ్యూరీ తెలిపింది. డేవిడ్ జూలియస్ అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియాలో ప్రొఫెసర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఇక మరో శాస్త్రవేత్త అర్డెమ్ పటాపౌటియన్ కూడా కాలిఫోర్నియాలోని స్క్రిప్స్ రీసెర్చ్‌లో కేంద్రంలో ప్రొఫెసర్‌గా ఉన్నారు.

## తెలంగాణపై కేంద్రం చిన్న చూపు..

(మొదటి పేజీ తరువాయి)

సమైక్యాంధ్ర ప్రదేశ్‌లో తెలంగాణను పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అద్భుతమైన జలపాతాలు తెలంగాణ ప్రాంతంలో ఉన్నాయి. ఖమ్మంలో పాండవుల గుట్టను పట్టించుకోలేదన్నారు సీఎం కేసీఆర్. వారసత్వంలో వచ్చిన పురాతన కోటలు, దోమకొండ కోట అప్పగిస్తామని చెబుతున్నారు. చారిత్రాక ఉజ్వలమైన అవశేషాలు ఉన్న తెలంగాణ పట్ల కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరితో ఉంది. తెలంగాణలో కళాకారులు, విశిష్టమైన వ్యక్తులు ఉన్నారు.

## హుజురాబాద్‌లో... టీఆర్ఎస్‌కు మరో టెన్షన్

(మొదటి పేజీ తరువాయి)

సహాయకులు 1000 మంది నామినేషన్లు దాఖలు చేస్తామని ప్రకటించారు. ఈ నేపథ్యంలోనే తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించడంలో తాత్సారం ప్రదర్శిస్తున్న ప్రభుత్వ విధానాలకు నిరసనగా హుజురాబాద్ ఉప ఎన్నికల్లో 200 మంది నామినేషన్ దాఖలు చేయనున్నట్లు టీఎస్ 61 ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ప్రకటించింది. 11వ పీఆర్సీ అమలులో సర్వీసు, ఆర్థిక పరమైన అంశాలలో జరిగిన అన్యాయానికి నిరసనగానే నామినేషన్లు వేయడానికి నిర్ణయించుకున్నామని ఆ సంఘం అధ్యక్షుడు డాక్టర్ లింగయ్య తెలిపారు. పీఆర్సీలో తమకు జరిగిన అన్యాయంపై సీఎం కేసీఆర్, ఆర్థిక శాఖ మంత్రి హరీశ్ రావు, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్‌ని కలిసినా ఎలాంటి స్పందన లేదని లింగయ్య ఆవేదన వ్యక్తం చేశారు. 20 ఏళ్ళు సర్వీసు పూర్తి చేసిన రిటైర్డ్ ఉద్యోగులకు ఫుల్ పెన్షన్ చెల్లించాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలు ప్రభుత్వానికి తెలియజెప్పాలన్న ఉద్దేశంతోనే తాము 200 నామినేషన్ల దాఖలు చేయనున్నట్లు తెలిపారు.

## కువైత్‌ను వీడుతున్న భారతీయులు

(మొదటి పేజీ తరువాయి)

రెన్యువల్ చేయవద్దంటూ మానవవనరుల శాఖ జారీ చేసిన ఆదేశాల కారణంగా 42 వేల మంది విదేశీ వర్కర్లు కువైత్ వీడాల్సి వచ్చింది. ఫలితంగా..అక్కడి హోటల్, రెస్టారెంట్లలో వర్కర్ల కొరత ఏర్పడింది. నిపుణులైన వర్కర్లు లేక రెస్టారెంట్ నిర్వహణలో ఇబ్బందులు వస్తున్నాయి. విదేశీ వర్కర్ల నియామకాలపై ఆంక్షల కారణంగా..చేయి తిరిగిన వంటవాళ్ళు, బేకర్స్, స్వీట్లు చేసే వాళ్లకు కొరత ఏర్పడింది అని కువైత్ రెస్టారెంట్ ఓనర్ల సంఘం అధ్యక్షుడు ఫహాద్ అల్ అర్బాష్ పేర్కొన్నారు. స్థానికంగా లభ్యమయ్యే వర్కర్లలో నైపుణ్యాల కొరత ఉందని, వారికి శిక్షణ ఇవ్వడం కూడా అంత సులువు కాదని పేర్కొన్నారు. మరోవైపు.. ఈ కొరత కారణంగా వర్కర్లకు డిమాండ్ పెరిగి వారి శాలరీలు కూడా అదే స్థాయిలో పెరిగిపోయాయి. రెస్టారెంట్లో క్లినింగ్ సిబ్బంది శాలరీ కూడా రెట్టింపైంది. ఇక స్వీట్ల తయారీ వంటి ప్రత్యేక నైపుణ్యాలు ఉన్న వారు కూడా మునుపటి శాలరీ కంటే రెండురెట్లకుపైగా అధిక జీతం తీసుకుంటున్నారట.

## తిరుమలాయపాలెం లోప్రియాంకా గాంధీ గారి అరెస్ట్ కు ఖండిస్తూ నిరసన..



పాలేరు అక్టోబర్ 4 ప్రజాపాలన ప్రతినిధి : ఉత్తరప్రదేశ్ లో సాగు చట్టాలపై నిరసన తెలుపుతున్న రైతులపై కేంద్ర మంత్రి అజయ్ మిశ్రా కుమారుడు ఆశిష్ మిశ్రా రైతులపై కారును ఎక్కించి 4 రైతులు మరణించడం జరిగింది. మరికొంతమంది గాయాల పాలయ్యారు. ఇటువంటి దుర్గటనలకు పాల్పడిన %దీజీు% వైఖరికి నిరసనగా మరియు రైతులను పరామర్శించడానికి వెళ్తున్న లిప్రియాంకా గాంధీలి అరెస్ట్ ను ఖండిస్తూ తిరుమలాయపాలెం మండల కేంద్రం లో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు మందడి ఇజ్రాయెల్ గారు మాట్లాడుతూ,10 నెలలుగా దేశ రాజధాని ఢిల్లీలో రైతులకు నష్టం జరిగే నల్ల చట్టాలను రద్దు చెయ్యాలని నిన్న అనగా 03 న ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో రైతులు శాంతియుతంగా చేస్తుండగా కేంద్రమంత్రి కుమారుడు రైతులపై కారును ఎక్కించి 4రైతుల మరణానికి కారకుడు అయ్యాడు.. మరికొందరు గాయాలయ్యారు..మృతుల కుటుంబాలను పరామర్శించించి వారికి ధైర్యం చెప్పడానికి వెళ్తుండగా మార్గమధ్యలో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు శ్రీమతి ప్రియాంక గాంధీ అక్రమంగా అరెస్టు చెయ్యడం జరిగింది.. ప్రియాంక గాంధీ అరెస్ట్ కు నిరసనగా ఈరోజు తిరుమలాయపాలెం మండల కేంద్రంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలపడం జరిగింది.. ఈ కార్యక్రమంలో లిజిల్లా కాంగ్రెస్ నాయకులు మందడి ఇజ్రాయెల్, తిరుమలాయపాలెం %వీుజ% సబ్యులు గోళ్ళ రేణుక లింగయ్య గారు, %చీూఖ×% డిస్ట్రిక్ట్ వైస్ ప్రెసిడెంట్ గుగులోత్ మోహన్, యువజన కాంగ్రెస్ నాయకులు పిడమర్తి రాజేష్, పోలేపొంగు వెంకటేష్,నూకతోటి సల్మాన్ రాజు,బానోత్ మోహన్, బానోత్ మోహన్, పైనంపల్లి చారి, ఆలేటి రాములు,లి తదితరులు పాల్గొన్నారు..

## అక్టోబర్ 8న రాష్ట్రవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి



ఇబ్రహీంపట్నం అక్టోబర్ 4 ప్రజాపాలన ప్రతినిధి. ఇబ్రహీంపట్నం మున్సిపల్ మేనేజర్ వేకటేశ్వర్ కి సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా సీఐటీయూ మున్సిపల్ కార్యదర్శి చింతపట్ల ఎల్లేశ. మాట్లాడుతూకార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ %షేీఎవ% లను పార్లమెంటులో ఆమోదింప చేసుకున్నారు .రాష్ట్రంలో కాలపరిమితి ముగిసిన 73 షెడ్యూలు ఎంప్లాయిమెంట్స్ లో కనీస వేతనాల ప్రస్తుత ధరల కనుగుణంగా జి వో లను వెంటనే సవరించి. కార్మికులకు వేతనాలు .ఇవ్వాలని .రాష్ట్రంలో 73 షెడ్యూలు ఎంప్లాయిమెంట్ లలో కనీస వేతనాల జీవోల సవరణ గత 13 సంవత్సరాల నుండి చేయలేదు. రాష్ట్ర ప్రభుత్వం నియమించిన బిస్వాల్ కమిటీ పి. ఆర్ .సి .లో కనీస వేతనాన్ని కేటగిరీల వారిగా రూపాయలు. రూ 19000/ రూ" 22.900/రూ" 31.040/ సిఫార్సును చేసినప్పటికీ . రాష్ట్ర ప్రభుత్వం వాటిని తగ్గించి జీవో నెంబర్ 60 జారీ చేసింది .ఇది అన్యాయం. కార్మికులకు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం జీవోలను తీసుకొస్తుంది. పదకొండవ పి ఆర్ సి ప్రకారం మున్సిపల్ కార్మికులకు 24వేలు రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు .ఈఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు . కొండ్రు రాజు .కప్పటి రాజు.జెగదీశ్. ప్రభాకర్ బాలరాజు. రగునాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలంపల్లి బోనమ్మ గుడి దగ్గర నాటిన జమ్మి మొక్కలు



వికారాబాద్ బ్యూరో 04 అక్టోబర్ ప్రజాపాలన : దసరా ఉత్సవాలలో ప్రధాన భూమిక పోషించే వృక్షం జమ్మి చెట్టు అని రాష్ట్ర బిసి కమిషన్ సభ్యులు నూలి శుభప్రద్ పటేల్ కొనియాడారు. సోమవారం మున్సిపల్ కేంద్రంలోని ఆలంపల్లి బోనమ్మ గుడి సమీపంలో హిందువుల సంస్కృతీ సాంప్రదాయాలను అనుసరించి గ్రీన్ ఇండియా ఛాలెంజ్లో భాగంగా జమ్మి మొక్కలను నాటే కార్యక్రమాన్ని కేసీఆర్ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు బోరెడ్డి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సోదర సౌభ్రాతృత్వానికి ప్రతీకగా దసరా పండుగ నిలుస్తుందని అన్నారు. హిందువులు జమ్మి ఆకులను ఒకరికి ఒకరు పంచుకొని ఆత్మీయత అనురాగాలను స్వీకరిస్తారని గుర్తు చేశారు. ఆలంపల్లి బోనమ్మ గుడి సమీప ప్రాంతంలో జమ్మి వృక్షాల వనం అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్, జడ్పీ వైస్ చైర్మన్ విజయ్ కుమార్ , ఏఎంసీ వైస్ చైర్మన్ మ్లేక చంద్రశేఖర్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, టౌన్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి, కౌన్సిలర్లు స్తుధాంష్ కిరణ్ పటేల్, రామస్వామి, అనంత్ రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు సురేష్ గౌడ్, లక్ష్మీకాంత్ రెడ్డి, శంకర్, సామ ప్రభాకర్ రెడ్డి, దత్తు, దోమ నర్సింహారెడ్డి, సి.జగన్ తదితరులు పాల్గొన్నారు.

## బస్ స్టాప్ నందు తీవ్ర ఇక్కట్లలో ప్రజలు




ఇబ్రహీంపట్నం అక్టోబర్ 4 ప్రజా పాలన ప్రతినిధి:బస్ స్టాప్ నందు తీవ్ర ఇక్కట్లలో ప్రజలు బస్ పాస్ కౌంటర్ లో పనిచేయని కంప్యూటర్లు,ఇబ్రహీంపట్నం బస్ పాస్ కౌంటర్ వద్ద సోమవారం సాంకేతిక లోపంతో కంప్యూటర్లు పనిచేయకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. గంటలకొద్దీ క్యూలో లైన్లో బారులు తీరిన విద్యార్థులను, ప్రయాణికులను అధికారులు పట్టించుకోక పోవడం గమనార్హం.

# ఆడపడుచుల ఆనందం కోసం ప్రభుత్వం కృషి

**కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య అనిల్**



కోరుట్ల, అక్టోబర్ 04 (ప్రజాపాలన ప్రతినిధి):రాష్ట్రంలో నీ ఆడపడుచుల ఆనందం కోసం వారి అభ్యున్నతి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి కె సి ఆర్ మహిళలకు అనేక పథకాలను ప్రవేశపెట్టారన్నారు. సోమవారం లోని16 వార్డు లో బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య అనిల్ హాజరయ్యారు. వార్డ్ కౌన్సిలర్ బలిజ పద్మ రాజారెడ్డి లతో కలిసి బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలోని మహిళల పండగ అయిన బతుకమ్మ పండుగకు కేసీఆర్ కానుక గా ఆడపడుచులకు బతుకమ్మ చీరలను అందిస్తున్నారన్నారు. అదేవిధంగా గర్భిణీ స్త్రీలకు ఉచిత వైద్య సేవలు, ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఉచిత ప్రసవాలను చేసేలా కృషి చేస్తున్నారన్నారు. కెసిఆర్ కిట్టు ను అందించడంతోపాటు పుట్టిన పాపకు డబ్బులు కూడా ఇస్తున్నారని తెలిపారు. పేదింటి ఆడపిల్లలకు పెళ్లిళ్ల కోసం కళ్యాణ లక్ష్మీ ద్వారా లక్ష 116 అందించడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా అర్హులందరికీ పెన్షన్లను అందించడం జరుగుతుందని తెలిపారు. కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్రావు కృషితో నియోజకవర్గంతో పాటు కోరుట్ల పట్టణంలో అనేక మంది మహిళలకు ప్రభుత్వ లబ్ధి చేకూరుతుందని తెలిపారు. బతుకమ్మ చీరలను మహిళలు ఆదరించడం చూసి ఇతర పార్టీల నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు. కెసిఆర్ వెంటే ప్రజలు ఉన్నారని వారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారి సోహెల్, ఆర్ పి పావని, టిఆర్ఎస్ కోరుట్ల పట్టణ యూత్ ఉపాధ్యక్షుడు బలిజ శివప్రసాద్, వార్డు టిఆర్ఎస్ వార్డు మహిళా అధ్యక్షురాలు గొల్లపల్లి నర్సు, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు కట్కూరి లింగయ్య, సామల గంగ నరసయ్య, పసుల చిన్నయ్య, మైస రాజేష్, కట్కూరి గణేష్, బలిజ సంతోష్ కుమార్ వార్డు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు యాసా కొండలరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన కందాల ఉపేందర్ రెడ్డి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ,జూలూరుపాడు అక్టోబరు 04, ప్రజాపాలన ప్రతినిధి: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు యాస కొండలరావు మృతి చాలా బాధాకరం మంగళవారం కొండల్ రావు నివాసంలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు ,కొండల రావు కుమారుడు నందీప్ ని మరియు వాళ్ళ కుటుంబ సభ్యులు ఓదార్చి ధైర్యం చెప్పారు, కందాల ఉపేందర్ రెడ్డి ఆయన వెంట ,డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్ , ఎం పి పి బానోత్ శ్రీనివాస్ ,ఆత్మ కమిటీ చైర్మన్ బాలకృష్ణ రెడ్డి ,పిఎసిఎస్ చైర్మన్ వాసంశెట్టి వెంకటేశ్వర్లు ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చాట్ల పరుశురాం ,బ్రహ్మయ్య ,గోపాల్ రావు ,గుడిపూడి రాజు ,పాలేరు నియోజకవర్గ సర్పంచులు ,ఎంపీటీసీలు , సిపిఎం మండల కార్యదర్శి చీమలు వాటి బిక్షం, ధర్మ ,వెంకటేశ్వర్లు ,సిపిఎం నాయకులు తదితరులు నివాళులర్పించారు.

## బతుకమ్మ చీరలు పంపిణీ



కోరుట్ల,అక్టోబర్ 04 (ప్రజాపాలన ప్రతినిధి):కోరుట్ల పట్టణం లోని 22 వ వార్డ్ లో ఆడపడుచులకు బతుకమ్మ చీరలు పంపిణీ కార్యక్రమాన్ని మున్సిపల్ కౌన్సిలర్ బిజెపి ఫ్లోర్ లీడర్ మడవేని నరేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్పీ మాధురి,మున్సిపల్ అధికారి లక్ష్మణ్ ,వార్డు మహిళలు పాల్గోన్నారు.

## న్యాయ విజ్ఞాన సదస్సులో న్యాయమూర్తులు...



సారంగాపూర్, అక్టోబర్ 03 (ప్రజాపాలన ప్రతినిధి) సారంగాపూర్ మండల్ అర్పపల్లి గ్రామంలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథులుగా రెండవ ఆదనపు జగిత్యాల జిల్లా న్యాయమూర్తి జి. సుదర్శన్ ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ. వెంకటేశ్వర్ రావు హాజరై మాట్లాడుతు మానవ మేధస్సు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొండ శ్రీలతప్రభాకర్ వైస్ ఎంపీపీ సొల్లు సురేందర్ ఉప సర్పంచ్ గూడ లింగారెడ్డి వార్డ్ మెంబర్లు కో-అప్షన్ మెంబర్లు గ్రామ పంచాయితీ కార్యదర్శి మౌనిక మరియు గ్రామ స్థాయి ఉద్యోగులు గ్రామ పెద్దలు ప్రజాప్రతినిధులు గ్రామ ప్రజలు ఎస్ఐ కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

## వాక్సినేషన్ కేంద్రాన్ని సందర్శించిన ఎంపీడీఓ



సారంగాపూర్, అక్టోబర్ 04 (ప్రజాపాలన ప్రతినిధి): సారంగాపూర్ మండల్ నాగునూర్ గ్రామంలో కోవిడ్ నిర్మూలన వాక్సినేషన్ సెంటర్ని ఎంపీడీఓ వాసల వేంకటేశం ఏపీవో రాగెల్ల రాజేందర్ సందర్శించారు. వారి వెంట సర్పంచ్ దమ్మ గంగు పంచాయతీ కార్యదర్శి సుప్రియ ఏఎన్ఎం పద్మాలత మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి పేదలకు వరం లాంటిది: మేయర్ సామల బుచ్చిరెడ్డి



మేడిపల్లి, అక్టోబర్4 (ప్రజాపాలన ప్రతినిధి) : ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం లాంటిదని బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ సామల బుచ్చిరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు కార్పొరేషన్ పరిధిలోని ఐఐసిటి కాలనీకి చెందిన జయలక్ష్మి మరియు భవాని నగర్ కు చెందిన ఉపేందర్ ఆరోగ్య సమస్యలతో ఆసుపత్రిలో వైద్యం చేయించుకోగా వారికి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి జయలక్ష్మికి రూ 60 వేలు మరియు ఉపేందర్ కు రూ 56 వేలు విడుదలైన చెక్కులను మేయర్ సామల బుచ్చిరెడ్డి తన నివాసంలో అందజేశారు.

## పట్టణ సిపిఐ కార్యవర్గం ఎన్నిక



వలిగొండ ప్రజాపాలన ప్రతినిది భారత కమ్యూనిస్టు పార్టీ మండల శాఖ మహాసభ మండల కేంద్రంలోనీ పార్టీ కార్యాలయంలో సోమవారం చొప్పరి వెంకటేశం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కార్యవర్గ సభ్యులు బోడ సుదర్శన్,మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య లు ముఖ్య అతిథిగా హాజరై నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. పట్టణ కార్యదర్శి గా సల్వాద్రి రవీందర్, కార్యవర్గ సభ్యులుగా బలికె మొగులయ్య,చొప్పరి వెంకటేశం,బొడిగె సుదర్శన్, పారుపల్లి నరసింహ,మచ్చ లక్ష్మీనారాయణ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## చలో హైదరాబాద్ - తరలివెళ్లిన పంచాయతీ కారొబార్ సిబ్బంది...



సారంగాపూర్, అక్టోబర్ 04 (ప్రజాపాలన ప్రతినిధి): సారంగాపూర్ బీరుపూర్ మండలాలకు చెందిన పంచాయతీ కారొబార్ సిబ్బంది హైదరాబాద్ తరలివెళ్లారు. సోమవారం రోజున తలపెట్టిన సీఐటీయూ జాక్ ఆధ్వర్యంలో ఛలో హైదరాబాద్ లోని సుందరయ్య పార్కులో జరిగిన కార్యక్రమంలో ఉమ్మడి మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొని విజయవంతం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పులి మల్లేశం సయిండ్ల మల్లేశం ప్రధాన కార్యదర్శిలు మ్యాడ గంగరెడ్డి బోధనపు రంజిత్ కార్యవర్గ సభ్యులు గుండ గంగాధర్ గోపాల్ లింగమల్ల మల్లేష్ పట్టేం రమేష్ వికాస్ లక్ష్మన్ బేతి లక్ష్మన్ సంతోష్ గుమ్ముల రమేష్ సతీష్ సాధిక్ తరలివెళ్లిన వారిలో ఉన్నారు.

## దుబ్బరాజన్న దేవస్థానం హుండీ లెక్కింపు...



సారంగాపూర్, అక్టోబర్ 04 (ప్రజాపాలన ప్రతినిధి) సారంగాపూర్ మండల్ పెంబట్ల శ్రీ దుబ్బ రాజేశ్వరస్వామి దేవస్థానంలో సోమవారం రోజున వుండీ లెక్కించగా 10,52,289 రూపాయలు మిశ్రమ బంగారం పదకొండు గ్రాముల ఆరువందల మిల్లీ గ్రాములు మిశ్రమ వెండి రెండు కిలోల ఎడు వందల యాబై గ్రాముల వచ్చినట్లు ఈఓ కాంతారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ వ్యవస్థాపక ధర్మకర్త పోరండ్ల శంకరయ్య రెనవేశన్ కమిటి పరిశీలకులు రంగు రవికిషన్ సర్పంచులు బొడ్డుపెల్లి రాజన్న కొనపూర్ సర్పంచ్ ఆకుల జమున పోచంపేట్ సర్పంచ్ రవి సర్పంచ్ పోచంపెట కమిటి సభ్యులు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ అధికారులు సారంగాపూర్ పోలీస్ సిబ్బంది సత్యసాయి సేవా సమితి వారు పాల్గొన్నారని తెలిపారు.

## తెలంగాణ ఉద్యమకారులు ఏకం కావాలి: క్రిష్టపర్



వలిగొండ ప్రజాపాలన ప్రతినిది మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఆంధ్ర పాలకుల అన్యాయాలకు ఎండగడుతూ పోలీసుల నిర్బంధాన్ని ఎదుర్కొని తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటం చేసిన తెలంగాణ ఉద్యమకారులు ఏకమై హక్కుల సాధన కోసం పోరాడాలని తెలంగాణ ఉద్యమకారుల పోరం జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అవతరణ అనంతరం కొద్దిమందికే తెలంగాణ ఫలాలు అందుతున్నాయని అందరూ కలలుగన్న బంగారు తెలంగాణ కలగానే మిగిలింది అని ఆయన విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను సైతం తృణప్రాయంగా విడిచి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నా తెలంగాణ ఉద్యమకారుల పరిస్థితి దారుణంగా ఉందని, ఎలాంటి ఆదరణకు నోచుకోక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఉద్యమకారులను తెలంగాణ స్వాతంత్ర సమరయోధులు గా గుర్తించి పెన్షన్లు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఉద్యమకారుల హక్కులకోసం ఉద్యమకారులంతా ఏకమై పోరాటం చేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.




ప్రజాపాలన
సంపాదకీయం
మంగళవారం 05,అక్టోబరు 2021

# చివరి కాంగ్రెస్ మొఘల్?

చిట్టచివరి మొఘల్ చక్రవర్తి బహదూర్ షా జాఫర్. పాపం, ఆయన పేరుకే చక్రవర్తి. పట్టుమని పదిమైళ్ల విస్తీర్ణం కూడా లేని షాజహానాబాద్ (పురానా ఢిల్లీ)కే ఆయన అధికారం పరిమిత మైంది. ఒకపక్క మరాఠాల దూకుడు, మరోపక్క ఈస్టిండియా కంపెనీ పెత్తనం. ఉర్దూ గజల్స్ రాసుకోవడం మినహా ఏ నిజ మైన అధికారం లేని పరిస్థితి ఆయనది. 'న కిసీ కి ఆంఖ్ కా నూర్ హూ' (నేను ఎవరి కంటి వెలుగునూ కాదు) అనే అద్భు తమైన గజల్‌తో తన నిస్సహాయతను అలంకరించుకున్నాడు.మధ్యయుగ భారత చరిత్రలో మొఘల్ రాజు వంశం ఎంతటి జగత్ ప్రసిద్ధమో, ఆధునిక ప్రజాస్వామ్య భారతంలో కాంగ్రెస్ పాత్ర కూడా అంతటి ప్రభావవంతమైనది. డెబ్బయ్యేళ్ల భారత రిపబ్లిక్‌లో యాభయ్యేళ్లు కాంగ్రెస్‌దే అధికారం. మరో ఇరవై సంవత్సరాలు ప్రధాన ప్రతిపక్ష పాత్ర. అటువంటి కాంగ్రెస్ పార్టీ నాయకత్వం నుంచి నెహ్రూ గాంధీ కుటుం బాన్ని వేరు చేయడం ఇప్పటిదాకా సాధ్యం కాలేదు. ఈ సాధ్యం కాకపోవడమనే బలహీనతే ఆ పార్టీని ఇప్పుడొక రాచపుండులా కెలుకుతున్నది. ఈ పుండు మానదనీ, పార్టీ అవసాన దశకు చేరు కున్నదనీ సర్వేసర్వత్రా ఒక అభిప్రాయం ఇప్పుడు బలపడు తున్నది.ఆ పార్టీకి ఇప్పుడు అధినేత ఎవరు? గత సాధారణ ఎన్ని కల్లో ఓడిపోయిన వెంటనే రాహుల్ కాడి పారేశారు. ఎవరెంత బతిమాలినా, బామాలినా అలకవీడలేదు. గత్యంతరం లేక మరోసారి సోనియా గాంధీయే అధ్యక్షురాలని కాంగ్రెస్ పార్టీ ప్రకటించుకున్నది. కానీ వాస్తవానికి పార్టీ దైనందిన కార్యక్రమా లన్నిటికీ ఆమె దూరంగా ఉ ంటున్నారట. కీలక నిర్ణయాలన్నీ రాహుల్‌గాంధీయే తీసుకుంటున్నారనీ, ఆయనకు కొంతమంది కన్సల్టెంట్లు, మార్కెటింగ్ నిపుణులు, సోదరి ప్రియాంక సహక రిస్తున్నారని సమాచారం. కాంగ్రెస్ శ్రేణుల్లో అందరికీ తెలిసిన విషయమే ఇది.బాధ్యత లేని అధికారాన్ని కాంగ్రెస్ పార్టీలో రాహుల్‌గాంధీయే చెలాయిస్తున్నారు. పంజాబ్ సంక్షోభం చల్లా రకముందే తలెత్తిన ఛత్తీస్‌గఢ్ తలనొప్పి సందర్భంగా ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి భూపేష్ బఘేల్ ఢిల్లీకి వచ్చారు. 'సోనియాజీ ఢిల్లీలో లేనట్టున్నారు' అనే నర్మగర్భమైన కామెంట్‌ను చేశారట. 'సోనియాగాంధీ పాత్ర ఏమీ లేదు, అంతా రాహుల్‌జీనే చూస్తు న్నార'నేది బఘేల్ కామెంట్‌కు తాత్పర్యమని చెప్పుకుంటు న్నారు. ఆఖరి మొఘల్‌కు నెత్తిన కిరీటం తప్ప చేతిలో అధికారం లేదు. ఈ కాంగ్రెస్ మొఘల్‌కు మకుటం లేదు గానీ మంత్ర దండం చేతిలోనే ఉన్నది.'గ్రాండ్ ఓల్డ్ పార్టీ ఆఫ్ ఇండియా'గా పేరుగాంచిన కాంగ్రెస్ పార్టీ వయసు నూట ముప్పయ్యారు. పార్టీల లెక్కల్లో మంచాన పడాల్సిన వయసేమీ కాదు. అమెరికా, ఐరోపాల్లో రెండొందల యేళ్లు దాటిన పార్టీలు కూడా నిండు యవ్వనంతో పరుగులు పెడుతున్నాయి. మరి మన కాంగ్రెస్‌కు ఎందుకు ఈ దుర్గతి? ప్రస్తుత పార్టీ నాయకత్వమే ఇందుకు కారణమని ఆ పార్టీ నాయకులు బహిరంగంగా విమర్శిస్తున్నారు. పంజాబ్, ఛత్తీస్‌గఢ్ అంతఃకలహాల నేపథ్యంలో కపిల్ సిబల్ ఒక ఆసక్తి కరమైన ప్రకటన చేశారు. 'మేము జీ ట్వంటీత్రీ (గ్రూప్ ఆఫ్ 23) నిజమే. కానీ, జీ హుజూర్ 23 కాదని' పార్టీ నాయకత్వా నికి పరోక్ష హెచ్చరికను పంపించారు. ఇంతమంది సీనియర్ నాయకులు ఒక గ్రూప్‌గా ఏర్పడి నాయకత్వాన్ని అభిశంసిం చడం గతంలో ఎప్పుడూ జరగలేదు. గతంలో రెండుసార్లు పార్టీ చీలిన సందర్భాలు ఇందుకు మినహాయింపు.గత సంవత్సరం ఆగస్టులో ఇరవై మూడు మంది కాంగ్రెస్ ప్రముఖ నాయకులు సోనియాగాంధీకి ఒక లేఖ రాశారు. వారిలో కొందరు కోర్ కమిటీ సభ్యులు కూడా ఉన్నారు. ఉద్దేశ పూర్వకంగానే మీడియాకు కూడా లేఖ లీకయింది. పార్టీ నాయ కత్వాన్ని పూర్తిగా ప్రక్షాళన చేయవలసిన అవసరాన్ని వారు ఆ లేఖలో ప్రస్తావించారు. వరుస పరాజయాలను, పార్టీ ప్రభావం తగ్గిపోతున్న విషయాలను వారు ప్రస్తావించారు. ప్రజాస్వామ్య బద్ధంగా పార్టీ నాయకత్వాన్ని ఎంపిక చేసుకోవలసిన అవస రాన్ని గుర్తించాలని వారు అధినేత్రికి సూచించారు. లేఖపై సంత కాలు చేసిన వారిలో గులాం నబీ ఆజాద్, కపిల్ సిబల్, శశి థరూర్, ఆనంద్‌శర్మ తదితర 23 మంది సీనియర్లు ఉన్నారు.ఈ లేఖ రాయడానికి కొన్ని నెలలు ముందుగానే కొందరు ముఖ్యనేతలు సోనియాగాంధీని కలిశారట. లేఖలో సంతకాలు చేయని ఒకరిద్దరు ప్రముఖులు కూడా ఈ బృందంలో ఉన్నారు. రాహుల్‌గాంధీలో నాయకత్వ లక్షణాలు లేవనీ, బలవంతంగా అతడి నాయకత్వాన్ని రుద్దితే కాంగ్రెస్ కనుమరుగవడం ఖాయ మని ఆమెకు స్పష్టంగా చెప్పారట. ప్రజాస్వామ్య పద్ధతుల ద్వారా నాయకత్వాన్ని ఎన్నుకోవడం ప్రారంభిస్తే గతంలో పార్టీ నుంచి వెళ్లిపోయిన వారిని కూడా తిరిగి పార్టీలోకి తీసుకు రావచ్చునని కూడా ఆమెకు చెప్పారని వినికిడి.అయితే పుత్ర ప్రేమ వలన ఆమె వీరి రాయబారాన్ని తిరస్కరించారు. పుత్రుని మనసులో ఏముందో ఆమెకు తెలుసు. ఓటమి బాధ్యత నుంచి దృష్టి మళ్లించడానికి అధ్యక్ష పదవికి రాజీనామా చేశాడే గానీ, దానికి శాశ్వతంగా దూరం కావడం ఆయన ఉ ద్దేశం ఎంత మాత్రమూ కాదు. కొంతకాలం పాటు ఇలా గడిపేస్తే, అధ్యక్ష పదవిని స్వీకరించవలసిందిగా తనపై పార్టీ శ్రేణుల నుంచి తీవ్రమైన ఒత్తిడి వస్తుందని ఆయన అంచనా వేశారు. కానీ, జరిగిన పరిణామం ఆయన అంచనాకు యాంటీ క్లైమాక్స్.'జీ–23' లేఖ బహిర్గతం కాగానే రాహుల్‌జీ ఆగ్రహోదగ్రుడయ్యాడట. అప్పటినుంచీ పార్టీ కార్యక్రమాల్లో మళ్లీ చురుకైన పాత్ర పోషించడం మొదలుపెట్టా రని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కీలక నిర్ణయాలన్నీ కన్సల్టెంట్ల సహకారంతో తానే తీసుకోవడం మొదలుపెట్టారు. లేఖ రాసిన సీనియర్లను పూర్తిగా దూరం పెట్టారు. ఏ సమస్య ఎదురైనా కోర్ కమిటీ కూర్చొని చర్చించడం కాంగ్రెస్ పార్టీలో ఒక ఆనవాయి తీగా ఉండేది. 2004లో తొలి యూపీఏ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచీ ప్రతి శుక్రవారం సాయంత్రం కోర్ కమిటీ సమావేశమై ముఖ్య విషయాలను చర్చించేది. పార్టీ అధ్యక్షురాలు, ప్రధాన మంత్రి సహా ఐదారుగురు ముఖ్యనేతలు ఈ కోర్ కమిటీలో సభ్యులుగా ఉండేవారు. తుది నిర్ణయం పార్టీ అధినేత్రిదే అయినా, అది ఉమ్మడి నిర్ణయంగా బయటకు వచ్చేది. ఇప్పుడు ఆ కోర్ కమిటీ ఊసేలేదు.వేర్వేరు భాషలు, చరిత్రలు, సంస్కృతులు, భిన్నమైన సామాజిక జీవనాలతో కూడిన బహువిధమైన మన దేశం కాలక్రమంలో భిన్నత్వంలో ఏకత్వాన్ని సాధించగలిగింది. భార తీయత అనే ఏకత్వ సాధనకు ఎన్నో పరిణామాలు దోహద పడ్డాయి. అన్నిటిలోకి ముఖ్యమైనది భారత జాతీయ కాంగ్రెస్. విరుద్ధ ప్రయోజనాలున్న శక్తులను ఉమ్మడి ప్రయోజనమైన స్వాతంత్ర్య సాధనకోసం ఏకతాటిపై నడిపిన అనుభవం కాంగ్రెస్ పార్టీకి ఉన్నది. ఆ అనుభవమే స్వాతంత్ర్యం తర్వాత కూడా జాతి నిర్మాణానికి దోహదపడింది. ఆ అనుభవమే కాంగ్రెస్ పార్టీని సుదీర్ఘకాలం పాటు దుర్భేద్యంగా నిలబెట్టగలి గింది. భారతదేశంలో ఎన్ని విరుద్ధ వర్గాలున్నాయో కాంగ్రెస్ పార్టీలో కూడా అన్ని వర్గాలుండేవి. వారితో నిరంతరం సంభా షించి, సమన్వయపరిచి, అసంతృప్తిని చల్లార్చే ఒక ఎకోసిస్ట మ్‌ను కాంగ్రెస్ పార్టీకి చరిత్ర బహూకరించింది.

# మోడీ పర్యటన - వ్యూహాత్మక స్వయంప్రతిపత్తికి చేటు




భారత్‌తో కనీసం సంప్రదించకుండా ఆఫ్ఘనిస్తాన్ నుండి అమెరికా బలగాలను ఉపసంహరించిన తీరు లేదా అకస్‌తో రహస్యంగా చర్చలు జరిపిన వైనం చూస్తుంటే మోడీ ప్రభుత్వం తన వ్యూహాత్మక స్వయంప్రతిపత్తిని అట్టిపెట్టుకోవాల్సిన అవసరం గురించి తెలుసుకోవాల్సి వుంది. ఇందుకుగాను చైనాతో అన్ని రకాలుగా సంబంధాలను కొనసాగిస్తూనే, మరోపక్క అపరిష్కృతంగా వున్న సమస్యలను పరిష్కరించుకోవడానికి చైనాతో నేరుగా వ్యవహారం చేపట్టాల్సిన అవసరం వుంది. మోడీ అమెరికా పర్యటనలో మూడు ప్రధానమైన అంశాలు వున్నాయి. అధ్యక్షుడు జో బైడెన్‌తో మొదటిసారిగా ముఖాముఖి సమావేశం కావడం, క్వాడ్ దేశాధినేతల సమావేశం, ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీలో ప్రసంగం.భారత్ లోని మీడియా మోడీ జరుపుతున్న ఈ పర్యటనకు రంగులద్ది చూపుతోంది. అధ్యక్షుడు బైడెన్ తో జరిపిన ద్వైపాక్షిక సమావేశం గురించి ఏ మాత్రమూ విమర్శలు లేకుండా అధికారిక వైఖరినే ప్రసారం చేసింది. ఉపాధ్యక్షురాలు కమలా హారిస్‌తో జరిగిన సమావేశం గానీ, క్వాడ్ సమావేశాల ఫలితాలపై గానీ ఎలాంటి విమర్శలు లేవు. మోడీ పాత్ర, ఈ పర్యటన వల్ల కలిగిన లాభాలపై సానుకూలమైన రీతిలోనే కార్పొరేట్ మీడియా స్పందించింది.ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీలో మోడీ చేసిన ప్రసంగంలో ఎలాంటి చెప్పుకోదగ్గ ప్రాముఖ్యత లేదు. ఎప్పుడూ చెప్పే రీతిలోనే తన గురించి తాను గొప్పగా చెప్పుకోవడం, భారతదేశం ప్రజాస్వామ్యానికి తల్లి వంటిదంటూ గొప్పగా స్టేట్‌మెంట్లు ఇవ్వడం తప్ప అందులో కీలకమైన అంశాలేవీ లేవు. అయితే, సమావేశాల అనంతరం జారీ అయిన సంయుక్త ప్రకటనలను కీలకమైన రీతిలో సమీక్షించినా, ఈ పర్యటన వల్ల కలిగిన ఫలితాన్ని చూసినా ఒక భిన్నమైన దృశ్యాన్ని మనకు అందిస్తున్నాయి.బైడెన్–మోడీ సమావేశం అనంతరం జారీ చేసిన సంయుక్త ప్రకటనలో ఎలాంటి కొత్త చొరవలు లేవు. భారత్‌ను ప్రధాన రక్షణ భాగస్వామిగా పేర్కొంటూ ఆ దేశంతో సన్నిహితమైన రక్షణ భాగస్వామ్యం గురించి బైడెన్ పక్షం నొక్కి చెప్పింది. ప్రస్తుతమున్న సదుపాయాలను, సౌకర్యాలను పరస్పరం పంచుకోవడం, ఇరు దేశాల సైన్యాల మధ్య పరస్పర కార్యాచరణల గురించి మాత్రమే ఈ సంయుక్త ప్రకటన ప్రస్తావించింది. అధునాతన మిలటరీ సాంకేతికతల్లో సహకారాన్ని బలోపేతం చేసుకోవడం, రక్షణ వాణిజ్యాన్ని, ఉప ఉత్పత్తిని పెంపొందించడం గురించి కూడా ఈ ప్రకటన పేర్కొంది. అంతకంటే ముఖ్యమైన అంశం ఏమంటే, ప్రాంతీయ భాగస్వాములతో సహా బహుముఖ చట్రపరిధిలో రక్షణ సంబంధాలను విస్తరించుకోవడాన్ని కూడా ఆ ప్రకటనలో ప్రస్తావించారు. అమెరికా, క్వాడ్ వంటి మిత్రపక్షాలతో మరింత విస్తృతమైన స్థాయిలో సైనిక, భద్రతా ఒప్పందాల్లోకి భారత్‌ను ఏ విధంగా లాగుతున్నారో చెప్పడానికి ఇదొక స్పష్టమైన సూచన.ద్వైపాక్షిక వాణిజ్య చర్చల్లో ముందుకు వెళ్లడానికి బైడెన్ ప్రభుత్వం విముఖంగా వుండడంతో ఆ విషయంలో ఎలాంటి పురోగతి లేదు. ఈ నేపథ్యంలో, 2021 ముగిసేలోగా భారత్–అమెరికా వాణిజ్య విధాన ఫోరమ్‌ను తిరిగి సమావేశపరిచేందుకు హామీ మాత్రమే ఆ సంయుక్త ప్రకటనలో వుంది. అంతర్జాతీయ తీవ్రవాదంపై పోరు, కీలకమైన, కొత్తగా ఆవిర్భవిస్తున్న సాంకేతికతలు, సాంకేతిక సహకారం, వాతావరణ మార్పులు వంటి ఇతర అంశాలు ఇప్పటికే ప్రారంభమైన క్రమానికి అనుగుణంగా వున్నాయి.బైడెన్ నాయకత్వంలో ప్రతినిధి వర్గం చర్చలు జరగలేదనేది ఇక్కడ గుర్తించాల్సిన అంశం. ఉపాధ్యక్షురాలు కమలా హారిస్‌కు ఆ బాధ్యతలు అప్పగించారు.

నాలుగు దేశాల మధ్య పొత్తును మరింత సంఘటితపరిచే దిశగా క్వాడ్ నేతల సమావేశం ఒక అడుగు వేసింది. ఈ నాలుగు దేశాల నేతలు మొదటిసారిగా ప్రత్యక్షంగా సమావేశమయ్యారు. మార్చిలో జరిగిన సమావేశం ఆన్‌లైన్‌లో సాగింది. అమెరికా, బ్రిటన్, ఆస్ట్రేలియాలతో కలిసి త్రైపాక్షిక భద్రతా కూటమి అకస్‌ను ఏర్పాటు చేసినట్లు ప్రకటించిన కొద్ది రోజులకు క్వాడ్ సమావేశం జరిగింది. ఆస్ట్రేలియాకు అణు జలాంతర్గాములను సమకూర్చాలని కోరుతున్న ఈ కొత్త సైనిక కూటమి చైనాకు వ్యతిరేకంగా ఉ ద్దేశించినదని స్పష్టమవుతోంది. ఇటువంటి చొరవ చేపట్టిన తర్వాత క్వాడ్ పాత్ర ఎలా వుండబోతోందనే దానిపై చాలా ఊహాగానాలు వెలువడుతున్నాయి. డీజిల్ పవర్ జలాంతర్గాములను సరఫరా చేసేందుకు ఆస్ట్రేలియాతో ఒప్పందం కుదుర్చుకున్న ఫ్రాన్స్‌కు ఈ కొత్త మిలటరీ కూటమి గురించి తెలియకుండా వుంచడమే కాదు, అటు జపాన్‌ను గానీ ఇటు భారత్‌ను గానీ పరిగణన లోకి కూడా తీసుకోలేదు. క్వాడ్ కూటమిలో ఈ రెండు భాగస్వామ్య దేశాలే.అమెరికాతో పొత్తును దీర్ఘకాలంగా సమర్ధిస్తూ వచ్చిన భారత్ లోని వ్యూహాత్మక వ్యవస్థ ఈ పరిణామాన్ని సమర్ధించుకోవడానికి ప్రయత్నిస్తున్నది. ఈ కొత్త భద్రతా కూటమి క్వాడ్‌కు సహాయపడుతుందని వాదిస్తోంది. వ్యాక్సిన్ డ్రైవ్‌లో సహకారం, కీలకమైన సాంకేతికతలను, వాటి సరఫరాలను పెంపొందించడం, ఆర్థిక సమన్వయాన్ని బలోపేతం చేయడం వంటి సైనికేతర అంశాలపై దృష్టి పెట్టడానికి దోహదపడుతుందని పేర్కొంటోంది.క్వాడ్ సమావేశానంతరం జారీ చేసిన సంయుక్త ప్రకటన ఇలాంటి విషయాలపై ఏ విధమైన వివరణ ఇవ్వలేదు. స్వేచ్ఛా, పారదర్శకమైన ఇండో పసిఫిక్ ప్రాంతంలో నిబంధనల ఆధారిత వ్యవస్థకు హామీ కల్పించడమే క్వాడ్ ఏర్పాటుకుగల ప్రధాన హేతుబద్ధత అని పేర్కొంటోంది. ఇది, ఈ కూటమి భద్రతా కోణాన్ని ప్రముఖంగా చూపిస్తోంది. వ్యాక్సిన్ సహకారానికి సంబంధించినంత వరకు, క్వాడ్ వ్యాక్సిన్ భాగస్వామ్యం ఘోర వైఫల్యాన్ని ఈ ప్రకటన కప్పిపుచ్చుతోంది. మార్చిలో జరిగిన సమావేశంలో ఇండో–పసిఫిక్ ప్రాంతానికి వంద కోట్లకు పైగా డోసులను సరఫరా చేయడానికి ఈ భాగస్వామ్యం ఉద్దేశించబడింది. తమ వద్ద పెద్ద మొత్తంలో వున్న వ్యాక్సిన్ నిల్వలను వర్ధమాన దేశాలకు సరఫరా చేయడానికి అమెరికా తిరస్కరించింది. జాన్సన్ అండ్ జాన్సన్ వ్యాక్సిన్లను ఉత్పత్తి చేసే, వాటిని ఎగుమతి చేసే బాధ్యత భారత్‌కు ఇచ్చారు. కానీ దాన్ని అమలు చేయడంలో భారత్ విఫలమైంది. అన్ని వ్యాక్సిన్ల ఎగుమతుల ను నిలిపివేసింది. ఈ ఏడాది చివరి నాటికి బయోలాజికల్ ఇ–లిమిటెడ్ నుండి ఉత్పత్తి చేసి ఎగుమతి చేస్తామని హామీ అయితే ఇచ్చింది. అయితే, గత కొద్ది మాసాలుగా చైనా లక్షలాది డోసులను ఇండోనేషియా, ఫిలిప్పైన్స్, థారులాండ్ వంటి ఆసియాన్ దేశాలకు ఎగుమతి చేస్తున్నందున చైనా వ్యాక్సిన్ దౌత్యాన్ని ఎదుర్కొనే లక్ష్యం ఇప్పటికే విఫలమైంది.కీలకమైన, కొత్తగా ఆవిర్భవిస్తున్న సాంకేతికతలపై సహకారం, సరఫరా చెయిన్‌లను అభివృద్ధిపరచడం వంటి విషయాల గురించి ఇప్పటికే సాధారణ ప్రకటనలు జారీ అవుతున్నాయి. కొత్తగా క్వాడ్ మౌలిక సదుపాయాల భాగస్వామ్యాన్ని ప్రారంభించడంపై పరోక్షంగా మరో ప్రకటన జారీ అయింది. బెల్ట్ అండ్ రోడ్ ఇనీషియేటివ్‌ను ఎదుర్కొనేందుకే ఇదని స్పష్టమవుతోంది. కానీ ఇది ఇంతవరకు ప్రారంభం కాలేదు. ఇందుకు సంబంధించి నిర్దిష్టంగా ఎలాంటి ప్రణాళికలను వెల్లడించలేదు."దౌత్యంలో, చెప్పడానికి చాలా తక్కువ సమాచారం వున్నపుడు, సుదీర్ఘమైన ప్రకటనలు అవసరమవుతాయి. క్వాడ్ ప్రకటనలో 2,145 పదాలు వున్నాయి. కానీ, మనకు తెలియనిది, అందులో వెల్లడించినది చాలా తక్కువ." అని విదేశాంగ వ్యవహారాల వ్యాఖ్యాత ఎం.కె.భద్ర కుమార్ వ్యాఖ్యానించారు. ఆసియా పసిఫిక్ ప్రాంతంలో అమెరికా భౌగోళిక, రాజకీయ వ్యూహానికి క్వాడ్ కేవలం ఒక సాధనం మాత్రమేనని ఈ మొత్తం వ్యవహారం నుండి ఊహించగలుగుతాం. అది అకస్ అవనీ లేదా క్వాడ్ కానీ దాని దిశా నిర్దేశం ఎలా వుండాలనేది నిర్ణయించగలిగేది ఒక్క అమెరికా మాత్రమే. ఈ మొత్తం వ్యవహా రంలో భారత్ కేవలం ఒక జూనియర్ భాగస్వామి మాత్రమే.భారత్‌తో కనీసం సంప్రదించకుండా ఆఫ్ఘనిస్తాన్ నుండి అమెరికా బలగాలను ఉపసంహరించిన తీరు లేదా అకస్‌తో రహస్యంగా చర్చలు జరిపిన వైనం చూస్తుంటే మోడీ ప్రభుత్వం తన వ్యూహాత్మక స్వయంప్రతిపత్తిని అట్టిపెట్టుకోవాల్సిన అవసరం గురించి తెలుసుకోవాల్సి వుంది. ఇందుకుగాను చైనాతో అన్ని రకాలుగా సంబంధాలను కొనసాగిస్తూనే, మరోపక్క అపరిష్కృతంగా వున్న సమస్యలను పరిష్కరించుకోవడానికి చైనాతో నేరుగా వ్యవహారం చేపట్టాల్సిన అవసరం వుంది. భారతదేశ వ్యూహాత్మక స్వయం ప్రతిపత్తిని పరిరక్షించుకునే ఉద్దేశ్యం మోడీ సర్కార్‌కు ఏ మాత్రమూ లేదని అమెరికాలో మోడీపర్యటనఫలితంరుజువు చేస్తోంది.

# డిజిటల్ గోల్డ్ కు పెరుగుతున్న గిరాకీ




దేశంలో డిజిటల్ గోల్డ్ అమ్మకాలు కొత్తేమీ కాదు. అయితే స్మార్ట్?ఫోన్ల వాడకం విపరీతంగా పెరగడంతో డిజిటల్ బంగారానికి గిరాకీ పెరుగుతోంది. ఫెస్టివల్ సీజన్ కావడంతో డిజిటల్ బంగారాన్ని మర్చంట్లు రూ. 100కు కూడా అమ్ముతున్నారు. డిజిటలేజేషన్ పెరగడంతో దీనికి డిమాండ్ ఎక్కువ అవుతోందని అంటున్నారు. టాటా గ్రూప్ తనిష్క్, కళ్యాణ్ జ్యూయలర్స్ ఇండియా లిమిటెడ్, పీసీ జ్యూయలర్ లిమిటెడ్ వంటివి తమ వెబ్‌సైట్లలో నేరుగా లేదా డిజిటల్ గోల్డ్ ప్లాట్‌ఫారమ్‌లతో చేతులు కలపడం ద్వారా ఈ బిజినెస్ చేస్తున్నాయి.సింపుల్‌గా చెప్పాలంటే డిజిటల్ గోల్డ్ అంకెల రూపంలో కనిపిస్తుంది. మీరు పది గ్రాములు కొంటే ఆన్‌లైన్‌లో అదే సంఖ్య కనిపిస్తుంది. భౌతికమైన రూపంలో ఉండదు. దీనిని ఆన్‌లైన్‌లో కొనుగోలు చేయడం ఈజీ. కస్టమర్ కొన్న డిజిటల్ గోల్డ్ మర్చంట్? బీమా చేసిన వాల్ట్‌లలో స్టోర్ అయి ఉంటుంది. ఇంటర్నెట్/మొబైల్ బ్యాంకింగ్ ఉంటే గోల్డ్‌లో డిజిటల్‌గా ఎప్పుడైనా, ఎక్కడైనా పెట్టుబడి పెట్టవచ్చు. ఇష్టం వచ్చినప్పుడు అమ్ముకోవచ్చు.మామాలూ గోల్డ్ మాదిరి కాకుండా, ఇది వర్చువల్ రూపంలో ఉంటుంది కాబట్టి చోరీ చేయడం సాధ్యం కాదు. ఖరీదైన లాకర్ ఫీజుల గురించి ఆందోళన అవసరం లేదు. ఎక్కడికీ వెళ్లకుండా ఎప్పుడైనా, ఎక్కడైనా స్మార్ట్‌ఫోన్/కంప్యూటర్ ద్వారా సంబంధిత వెబ్‌సైట్/యాప్ నుంచి డిజిటల్ గోల్డ్ అమ్మితే నేరుగా డబ్బు మీ ఖాతాలో పడుతుంది. డిజిటల్ బంగారాన్ని స్టోర్ లేదా వెబ్‌సైట్‌లో ఎప్పుడైనా ఆభరణాల రూపంలోకి మార్చుకోవచ్చు. ఏవైనా నగలు చేయించుకోవచ్చు. డిజిటల్ గోల్డ్ కొనుగోలు కోసం పెద్ద మొత్తంలో డబ్బు అవసరం లేదు. మీరు మీ బడ్జెట్ ఆధారంగా కొనుగోలు చేయవచ్చు. రూ.100 తోనూ డిజిటల్ బంగారాన్ని కొనుగోలు చేయవచ్చని టాటా గ్రూప్ కు చెందిన జ్యూయలరీ కంపెనీ తనిష్క్ అంటోంది. మనదేశంలో ఆగ్మాంట్ గోల్డ్, ఎంఎంటీసీపీ ఏఎంపీ ఇండియా డిజిటల్ గోల్డ్‌ను అమ్ముతాయి. అమెజాన్, పేటీఎం, ఫోన్‌పే, అప్‌స్టాక్స్, గూగుల్ పే వంటి ఎన్నో ఫిన్‌టెక్ కంపెనీలు, టాటా గ్రూప్ తనిష్క్ వంటి జ్యూయలర్లు వీటితో ఒప్పందాలు చేసుకొని డిజిటల్ గోల్డ్ అమ్ముతున్నాయి.ముందుగా సంబంధిత యాప్/వెబ్‌సైట్‌లో రిజిస్టర్ చేసుకోవాలి. ఐడీ, పాస్‌వర్డ్ ఇది వరకే ఉంటే లాగిన్ కావాలి. డిజిటల్? గోల్డ్? ఖాతాను తెరిచేందుకు ఎలక్ట్రానిక్ కేవైసీని పూర్తి చేయాలి. రూపాయల్లో లేదా గ్రాముల్లో డిజిటల్ బంగారాన్ని కొనొచ్చు. మీకు నచ్చిన విధానాన్ని సెలెక్ట్ చేసుకోవాలి.ఇప్పుడు పేమెంట్ విధానం ఎంచుకోండి. బ్యాంకుఖాతా, క్రెడిట్, డెబిట్‌కార్డ్ లేదా వాలెట్ వంటి వాటి ద్వారా డబ్బు కట్టవచ్చు. డిజిటల్ గోల్డ్ ఇన్వెస్ట్‌మెంట్ పీరియడ్ పూర్తికాగానే ఫిజికల్ గోల్డ్?ను డెలివరీ తీసుకోవచ్చు. ఈ బంగారాన్ని పరిమాణాన్ని బట్టి నాణేలు లేదా కడ్డీల రూపంలో ఇస్తారు. మేకింగ్ , డెలివరీ ఛార్జీలు విడిగా చెల్లించాల్సి ఉంటుంది. ఇవన్నీ వద్దని అనుకుంటే ఆన్‌లైన్‌లో అమ్మేసి డబ్బు తీసుకోవచ్చు. డిజిటల్ గోల్డ్‌ను కొనుగోలు చేసినప్పుడు, మామూలు బంగారాన్ని కొనుగోలు చేసినట్లే , కొనుగోలు విలువపై మూడు శాతం జీఎస్టీ చెల్లించాల్సి ఉ ంటుంది. డిజిటల్ గోల్డ్ అమ్మకాలను ఆర్‌బీఐ వంటి రెగ్యులేటరీ ఏజెన్సీలు కంట్రోల్ చేయడం లేదు. ఏదైనా మోసం జరిగితే ఇబ్బందులు ఉండొచ్చు.

## ఆదర్శ నంది అవార్డు పొందిన పెరుమాండ్ల గుట్టయ్యగౌడ్




నెల్లికుదురు అక్టోబరు 04, ప్రజాపాలన ప్రతినిధి: మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం నైనాల గ్రామానికి చెందిన ఎంపిటి పెరుమాండ్ల గుట్టయ్యాగౌడ్ కు 03-10బి2021 ఆదివారం రోజు హైదరాబాద్ లోని తెలంగాణ సరస్వత పరిషత్ భవన్ లో చేరాల ప్రకాష్ గారి అధ్వర్యంలో జరిగిన అవార్డు కార్యక్రమంలో రాష్ట్రంలో 18 మందిని పలు సేవాకార్యక్రమాలను అందించిన దృష్ట్యా తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ.ఉప్పాల శ్రీనివాస్ గుప్త , రాష్ట్ర బిసి సంఘం వైస్ ప్రెసిడెంట్ గుజ్జా సత్యనారాయణ , మూవీ ఆర్టిస్ట్ సంధ్య , బబ్లూ గారి చేతుల మీదుగా అవార్డ్ అందుకోవడం జరిగింది. గతంలో చేసిన పలు సేవ కార్యక్రమాలకు మరియు ఎంపిటిసిగా గెలుపొందిన తర్వాత తెలంగాణ రాష్ట్ర ఎంపిటిసిల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తూ ప్రజలకు సేవ చేస్తూ సమస్యల పరిష్కారానికి దిశగా కృషి చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని ఆదర్శ కళ నిలయం ప్రెసిడెంట్ తెలిపారు. గుట్టయ్య గారు మాట్లాడుతూ గతంలో బహుజన సాహితి అకాడమీ వారి అధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే నేషనల్ అవార్డ్ పొందడం జరిగింది. ఇపుడు ఆదర్శ నంది అవార్డ్ అందచేసినందుకు కృతజ్ఞతలు తెలియచేస్తూ ఈ అవార్డు రావడానికి ముఖ్య కారణమైన నైనాల గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలియచేస్తూ వారికి అంకితం ఇస్తున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రుద్రమదేవి ఫౌండేషన్ లక్ష్మి సామ్రాజ్యం గారు,ఫోక్ సింగర్ అరుణ సుబ్బారావు పలువురు ప్రముఖులు అవార్డు గ్రహీతలు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు 94వ జయంతి సందర్బంగా అన్నదాన కార్యక్రమం



కోరుట్ల, అక్టోబర్ 04 (ప్రజాపాలన ప్రతినిధి):మాజీ మంత్రివర్యులు జువ్వాడి రత్నాకర్ రావు 94వ జయంతి సందర్బంగా పట్టణ కాంగ్రెన్ మండల కాంగ్రెన్ ఆద్వర్యంలొ కోరుట్ల పట్టణంలోని మున్సిపాల్ కార్మికులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమన్ని మాజీ మంత్రివర్యులు జువ్వాడి రత్నాకర్ రావు తనయులు కోరుట్ల నియొజక వర్గ కాంగ్రెన్ పార్టి ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు,క్రిష్ణరావు ,శేఖర్ రావు లు ప్రారంభించారు.ఈసందర్బంగా వీరు మాట్లాడుతు కోరుట్లలో జరిగిన అభివృద్ధి మాజీ మంత్రివర్యులు రత్నాకర్ రావు హయంలో జరిగిన అభివృద్దెనని ఆయన ఆశయాలకోసం ఆయన అడుగు జాడల్లోనే కొనసాగుతామని తెలిపారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు . ఈ కార్యక్రమంలో బోయినిపెల్లి సత్యంరావు, తిరుమల గంగాధర్, కొంతం రాజం,నయీం, ఏలేటి మహిపాల్ రెడ్డి, మ్యాకల నర్సయ్య, సోగ్రాబి, అక్బర్, చెన్న విశ్వనాధం, గడ్డం వెంకటేష్ గౌడ్ ,పోతుగంటి శంకర్ గౌడ్, ఎంబేరి సత్యనారాయణ ,చిటిమెల్లి రంజిత్,గుప్త ,ఖయ్యూం ,యూసఫ్ షకీల్, ఎలేటి శశేందర్ రెడ్డి , గంగాధరి సతీష్ ,శివ తదితరులు పాల్గొన్నారు

## రైతన్న పొలం వద్ద కే కరోనా వాక్సిన్



మధిర అక్టోబరు 04, ప్రజాపాలన ప్రతినిధి: "ఆహా కోయాలి చేను అంటూ అభ్యుదయ కళా కారుడు వంగ పండు ప్రసాదరావు వ్రాసిన మాటలు గుర్తుకొస్తున్నాయ్ అలుపు సొలుపు లేకుండా పొలంలో పని చేసుకొంటూ కరోనా వాక్సిన్ వేయించుకోవటంలో అలసత్వం వహిస్తున్న వారిని గుర్తించి వెతికి వారు పొలం పని చేస్తూ ఉంటెవారి వద్ద కు వెళ్లి పారామెడికల్ లంకా కొండయ్య పిహెచ్సి దెందుకూరు తరుపున జిల్లా వైద్య ఆరోగ్య శాఖ తరుపున ఈ రోజు దెందుకూరు జిపి ఖమ్మం పాడు జిపి పరిధిలో పొలం గట్ల వద్ద కు వెళ్లి రైతు కూలీలను చైతన్య పరచి టార్గెట్ పూర్తి చేస్తున్నారు.వారి వెంట ఏమర్జెన్సీ మెడికల్ కిట్టు ఏర్పాటు చేసుకొని విధులు నిర్వహిస్తున్నారు.గ్రామ సర్పంచ్ కోట విజయశాంతి వెంకట కృష్ణా దంపతులు సహకారం తో వాక్సిన్ కార్యక్రమం చేపడుతున్నారు.ఈ కార్యక్రమం లో ఆయా గ్రామ ఆరోగ్య సిబ్బంది ఎఎన్ఎం అరుణ ఎఎన్ఎం భారతి జిపి సెక్రటర్రిలుగా స్రవంతి వి కిరణ్ ఆశ కార్యకర్తలు జిపి సిబ్బంది పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఉచితంగా పరికరాలు పంపిణీ



మేడిపల్లి, అక్టోబర్4 (ప్రజాపాలన ప్రతినిధి) : ఏపీడీ సంస్థ ఫౌండర్ ఎన్ఎస్ హేమ జన్మదినాన్ని పురస్కరించుకొని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 7వ డివిజన్ గాయత్రీ నగర్ కాలనీలో అభిశ్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏపీడీ సంస్థ వారి సహకారంతో దివ్యాంగులకు ఉచితంగా పరికరాలు పంపిణీ కార్యమానికి ముఖ్య అతిధులుగా మేయర్ జక్క వెంకట్ రెడ్డి, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, స్థానిక కార్పొరేటర్ మాడుగుల చంద్రకళ చంద్రారెడ్డి పాల్గొని దివ్యాంగులకు పరికరాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మేయర్ జక్క వెంకట్ రెడ్డి, డిప్యూటీ మేయర్ శివ కుమార్ గౌడ్ మాట్లాడుతూ 160 మంది దివ్యాంగులకు ఉచితంగా పరికరాలు పంపిణీ చేయడం చాలా సాహసోపేతమైన నిర్ణయమని అందుకు కీలక పాత్ర పోషించిన అభి శ్రీ ఫౌండేషన్ ఆవుల వెంకటేష్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ పరికరాల పంపిణికి రూ. 1.08లక్షల రూపాయలు వెచ్చించిన కార్పొరేటర్ మాడుగుల చంద్రకళ చంద్రారెడ్డిని అభినందించారు. రాబోయే రోజుల్లో మున్సిపల్ కార్పోరేషన్ నుండి కూడా ఖచ్చితంగా సహకరిస్తామని తెలియజేస్తూ మేము కూడా ఆర్థికంగా సాయం చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్య కార్యక్రమంలో ఇంచార్జ్ కమీషనర్ కె.శ్రీనివాస్, కో ఆప్షన్ సభ్యులు షేక్ ఇర్ఫాన్, మున్సిపల్ %ూజు% వినీల్, టిపిఎస్ రాధాకృష్ణ, నాయకులు మాడుగుల చంద్రా రెడ్డి, పప్పుల అంజి రెడ్డి, అభి శ్రీ ఫౌండేషన్ ఆవుల వెంకటేష్, వికలాంగుల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రియాంకా గాంధీ అక్రమ అరెస్ట్‌ను ఖండిస్తున్నాం: మధిర మండల కాంగ్రెస్ కమిటీ



మధిర, అక్టోబరు 04, ప్రజాపాలన ప్రతినిధి:ఉత్తరప్రదేశ్ లో సాగు చట్టాలపై నిరసన తెలుపుతున్న రైతులపై కేంద్ర మంత్రి అజయ్ మిశ్రా కుమారుడు ఆశిష్ మిశ్రా రైతులపై కారును ఎక్కించటంవలన 4 రైతులు మరణించడం జరిగింది. మరికొంతమంది గాయాల పాలయ్యారు. ఇటువంటి దుర్ఘటనలకు పాల్పడిన వైఖరికి నిరసనగా మరియు రైతులను పరామర్శించడానికి వెళ్తున్న లి శ్రీమతి ప్రియాంకా గాంధీలినీ అరెస్ట్ ఖండిస్తూతూ మధిర మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించినారు ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ లిబ్లాక్ కాంగ్రెస్అధ్యక్షులుచావా వేణులి మాట్లాడుతూ,10 నెలలుగా దేశ రాజధాని ఢిల్లీలో రైతులకు నష్టం జరిగే నల్ల చట్టాలను రద్దు చెయ్యాలని నిన్న అనగా 03 ,10,2021న ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో రైతులు శాంతియుతంగా ప్రదర్శన చేస్తుండగా కేంద్రమంత్రి కుమారుడు రైతులపై కారును ఎక్కించి 4 రైతుల మరణానికి కారకుడు అయ్యాడు. మరికొందరు గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు మృతుల కుటుంబాలను పరామర్శించించి వారికి ధైర్యం చెప్పడానికి వెళు _ండగా మార్గమధ్యలో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు శ్రీమతి ప్రియాంక గాంధీ అక్రమంగా అరెస్టు చేయడం హేయమైన చర్య అని , రైతుల మృతికి కారకులైన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని , ఇట్లాంటి సంఘటనలు జరుగుతున్నా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చోద్యం చూస్తున్నాయని మరొకచోట ఇలాంటి సంఘటనలు జరగకుండా రైతుల సాగు చట్టాలను రద్దు చేసి 10 నెలలుగా రైతులు చేస్తున్న ఉ ద్యమాన్ని విరమింప చేయాలని కాంగ్రెస్ పార్టీ పరంగా డిమాండ్ చేస్తున్నాం, ఈ కార్యక్రమంలో . కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సి సెల్ అధ్యక్షులు. లిదారా బాలరాజులి మధిర మున్సిపల్ కౌన్సిలర్లు లికోన దాని కుమార్‌లి లిమును కోటి వెంకటేశ్వర్లులి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు. లితూమాటి నవీన్ రెడ్డిలి. మండల కిసాన్ సెల్ అధ్యక్షులు లిదుంప వెంకటేశ్వర్ రెడ్డిలి %ూ% సెల్ మండల అధ్యక్షులు లితేజావత్ బాలునాయక్‌లి పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు లిఎస్కే జాంగిర్‌లి. మండల బిసి సెల్ అధ్యక్షులు లిచిలువేరు బుచ్చి రామయ్యలి పట్టణ ఐఎన్టియుసి అధ్యక్షులు లిఎన్ కే బాజీలి మండల నాయకులు లికర్నాటి రామారావులిసూర్యదేవర కోటేశ్వర రావులి. సేవాదళ్ మండల అధ్యక్షులు లిఆదూరి శ్రీనివాస్ గాంధీ పదం మండల అధ్యక్షులు లిబోడేపూడి గోపీనాథ్‌లిఆదిమూలం శ్రీనివాస్‌లి బాణావతి రమణ నాయక్, గద్దల విజయ్. తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిది చెక్కుల పంపిణీ కార్యక్రమం లోఎంపీపీ జల్లిపల్లి



అశ్వరావుపేట అక్టోబరు 04, ప్రజాపాలన ప్రతినిధి: ఉదయం 10గం..లకు ఖమ్మం లోని ఎంపీ నామా క్యాంప్ కార్యాలయంలో అశ్వారావుపేట నియోజకవర్గము లోని ఎంపీ శ్రీ నామా నాగేశ్వరరావు చొరవతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులు పంపిణీ కార్యక్రమానికి హాజరైన అశ్వారావుపేట ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఎన్నో రకాల అభివృద్ధి కార్యక్రమాలను చేస్తుందని నిరుపేదల కు కెసిఆర్ ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని, టిఆర్ఎస్ పార్టి అంటేనే పేదల కోసం నిరంతరం , ఆలోచిస్తూ నిరంతరం ప్రజల బాగోగులు చూసుకుంటూ, పేదల కోసం ఎన్నో రకాల అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తున్న పార్టీ టిఆర్ఎస్ పార్టి అని,మన ఖమ్మం పార్లమెంటు సభ్యులు నామా నాగేశ్వరరావు నిరంతరం ప్రజలా కోసమే సి ఎం ఆర్ ఎఫ్ చెక్కుల కొరకు అయన ప్రత్యేక శ్రద్ధతో తన క్యాంప్ కార్యాలయంలో ఒక ప్రత్యేక రూమ్ నీ ఏర్పాటు చేశారని పేదల కోసం నిరంతరం శ్రమిస్తూన్న నామా నాగేశ్వరరావు గారికి ప్రత్యేక ధన్యావాదాలు తెలియజేశారు. అలాగే ప్రతి ఒక్కరు కూడా మన ముఖ్యమంత్రి వర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారు తలపెట్టిన హరిత హరం లొ పాల్గొని ప్రతి ఒక్కరు కూడా మూడు మొక్కలను నాటి హరిత హరం లో పాల్గొనాలి అని, అలాగే ప్రతిఒక్క ఇంటిలో ఇంకుడు గుంతల యార్పటూ చేసుకోవాలనీ భూగర్బ జలాల పెరగడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బాధ్యతగా మొక్కలు, ఇంకుడు గుంతలు తీయడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని,ఆయన చెక్కుల పంపిణీ కార్యక్రమం లో తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, మరియు జిల్లా నాయకులు మండల నాయకులు,ఎంపీపీ లు, జెడ్పీటీసీ లు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి లో అప్రెంటిషిప్ కొరకు ధరఖాస్తు చేసుకొన్న ఐ టి ఐ అభ్యర్ధుల బ్యాచ్-2 సెలెక్షన్ లిస్ట్ విడుదల



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం, అక్టోబరు 04, ప్రజాపాలన ప్రతినిధి: సింగరేణి లో అప్రెంటిషిప్ కొరకు ధరఖాస్తు చేసుకొన్న ఐ టి ఐ అభ్యర్ధులకు మెరిట్ మరియు ఉత్తర్ణత సాధించిన సంవత్సరము మొదలగు విషయాల ఆధారంగా రెండవ బ్యాచ్ (బ్యాచ్-2)ఎంపిక చేసి సింగరేణి అధికారిక వెబ్ సైట్ www.scclmines.com/ apprenticeship portal నందు ఉంచడమైనదని జిఎం (హెచ్ ఆర్ డి) సర్క్యులర్ నెం. సి ఆర్ పి/ హెచ్ ఆర్ డి/ వి/2021/1454 తేదీ. 30.9.2021 ద్వారా తెలిపారు , ఎంపిక కాబడిన అభ్యర్ధుల జాబితాను నోటీస్ బోర్డ్ లో పెట్టవలసినదిగా అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లకు ఆదేశించడమైనదని అదేవిధంగా ఎంపిక కాబడిన అభ్యర్ధులకు రిపోర్టింగ్ డేట్ మరియు ప్లేస్ తదుపరి తెలియజేయబడుతుందని శ్రీ కె. బసవయ్య జనరల్ మేనేజర్ పర్సనల్.వెల్ఫేర్ అండ్ సిఎస్ ఆర్ తెలిపారు .

## వర్షాన్ని లెక్క చేయకుండా నాలుగవ రోజు రిలే నిరాహారదీక్షలు




మంచిర్యాల బ్యూరో , అక్టోబర్ 04, ప్రజాపాలన :తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి ఆధ్వర్యంలో జన్నారం మండల కేంద్రం లో చేపట్టిన రిలే నిరాహారదీక్షను సోమవారం భారీ వర్షం లో కూడా కొనసాగించారు.
మద్దతుగా జిడబ్ల్యు ఎసి ఉపాధ్యక్షులు వంశీ గౌడ్ , ఖానాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ చారులత, బీజేపీ నాయకులు, సీపీఐ నాయకులు సంగీభావం తెలిపారు .
ఈ కార్యక్రమంలో మండల కమిటీ ప్రచారకార్యదర్శి కునారపు భీమరాజు , మండల కమిటీ సలహాదారులు మామిడి సంపత్ గార్లకు రాష్ట్ర ప్రధానకార్యదర్శి అమరగొండ తిరుపతి పూలమాలలు వేసు దీక్షకు కూర్చోబెట్టారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సేపూరి గోపాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విదేశాలకు నుండి విరమించుకొని తిరిగి వచ్చిన గల్ఫ్ కార్మికులను అనాధలు గా చూడకుండా వారి నైపుణ్యాలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం 10 లక్షల లోన్ ఇస్తూ వారిని హక్కునా చేర్చుకోవాలని అన్నారు. అలాగే అనివార్య కారణాల వలన గల్ఫ్ లో చనిపోతే వారి పార్థికదేహాలను పది రోజులలో కుటుంబానికి అప్పగిస్తూ 5 లక్షల ఆర్థికసహయం అందించాలన్నారు. అసెంబ్లీ సమావేశాలలో తమ డిమాండ్లను పరిశీలించాలని లేనియెడల ఉద్యమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ఉదృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పెరుగు మల్లికార్జున్, మండల కమిటీ అధ్యక్షులు పరకాల మహేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ దుమల్ల ఎల్లయ్య గ్రామ కమిటీల నాయకులు కిరణ్, భూమన్న, మహేష్, లక్ష్మణ్, శ్రీనివాస్, లస్మయ్య, గంగాధర్, వెంకటేష్, సత్యనారాయణ, భోజ రావ్, దినేష్, రవి, సత్యన్న, వెంకటేష్, మహేష్, మల్లేష్, పైడిపెల్లి సత్యన్న, రవి, మగ్గిడి గంగాధర్ లు పాల్గొన్నారు .

## బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి



పాలేరు అక్టోబర్ 4 ప్రజాపాలన ప్రతినిధి :దసరా పండుగ సంద్భంగా మహిళలు బతుకమ్మ ఆడేందుకు మహిళలకు ప్రభుత్వం చీరలు అందించడం చాలా సంతోషంగా ఉండాలని పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి అన్నారు.సోమవారం నేలకొండపల్లి మండలంలోని బొదులబండ గ్రామంలో బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఆడపడుచుకి బతుకమ్మ చీరలను అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు.కరోనా కష్టకాలలో కూడా ఎక్కడ తగ్గకుండా సంక్షేమ పథకాలు కొనసాగించడం ప్రభుత్వ దార్శనికతకు నిదర్శనమన్నారు. అనంతరం కూసుమంచిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కూసుమంచి,తిరుమలాయపాలెం మండలాలకు చెందిన ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్చైర్ పర్సన్ ధనలక్ష్మి,ఎంపిపి వజ్జారమ్య,బొదులబండ సర్పంచ్ అనగాని అనిత, నేలకొండపల్లి టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఉన్నం బ్రమ్మయ్య, కూసుమంచి ఎంపిపి శ్రీనివాస్, డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేకర్,అధికారులు ఎమ్మార్వో తాళ్లూరి సుమ, ఎంపీడీవో చంద్రశేఖర్, ఏ ఎస్ ఐ రాఘవయ్య ,తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ ఇంద్రారెడ్డి కి నివాళి అర్పించారు



బాలాపూర్: అక్టోబరు 04, ప్రజాపాలన ప్రతినిధి: ప్రజల మనిషి స్వర్గీయ ఇంద్రారెడ్డి జయంతి సందర్భంగా చేవెళ్ల కౌకుంట్ల గ్రామంలో మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తనయులు కార్తీక్ రెడ్డి, కౌశిక్ రెడ్డి, కళ్యాణ్ రెడ్డి తన తండ్రి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఐనటువంటి ఇంద్రారెడ్డి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమం లో స్థానిక ఎమ్మెల్యే, మీర్పేట్ కార్పొరేషన్ టి ఆర్ ఎస్ మాజీ అధ్యక్షురాలు సిద్దల లావణ్య, మీర్పేట్ కార్పొరేషన్ కార్పొరేటర్ ముద్ద పవన్ కుమార్, కో ఆప్షన్ సభ్యులు పల్లె జంగయ్య, టిఆర్ఎస్ నాయకులు బండి నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

## నేలకొండపల్లి లో ప్రియాంక గాంధీ అక్రమ అరెస్టుకు నిరసనగా ధర్నా..



పాలేరు అక్టోబర్ 4 ప్రజాపాలన ప్రతినిధి :ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం పొట్టి శ్రీరాములు సెంటర్ లో ఈ రోజు ఉత్తర ప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ అక్రమ అరెస్టుకు నిరసనగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాల దుర్గా ప్రసాద్ గారి ఆదేశాల మేరకు నేలకొండపల్లి సెంటర్లో పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు ఆధ్వర్యంలో మహా ధర్నా నిర్వహించారు ఈ క్రమంలో నేలకొండపల్లి మాజీ సర్పంచి మామిడి వెంకన్న, నేలకొండపల్లి ఉపసర్పంచి లక్కం ఏడుకొండలు , పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు జెర్రిపోతుల సత్య నారాయణ , నేలకొండపల్లి మండలం బీసీ సెల్ అధ్యక్షుడు గుడిబోయిన వెంకటేశ్వర్లు, పాలేరు నియోజకవర్గ మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దేవరశెట్టి రాము మాజీ ఎంపీటీసీ ముత్యాల రామకృష్ణ ,ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజని, బీసీ సెల్ నాయకులు బోయిన వేణు, మైనార్టీ సెల్ నాయకులు షేక్ సుభాన్, సింగ్ ఉపేందర్, నేలకొండపల్లి మండలం యువజన కాంగ్రెస్ నాయకులు పగిడికత్తుల సుదర్శన్, కుక్కల నరేష్, మారుతి కోటి, యాతాకుల శ్రీనాథ్, రాచకొండ అయ్యప్ప , దనవతు హరి , పల్లపు పుల్లయ్య, పాల్గొన్నారు.

## పటోళ్ల ఇంద్రారెడ్డి జయంతి వేడుకలు



బాలాపూర్: అక్టోబరు 04, ప్రజాపాలన ప్రతినిధి: స్వర్గీయ పటోళ్ల ఇంద్రారెడ్డి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలిచిన మహనీయులనే కార్పొరేషన్ మేయర్ పేర్కొన్నారు. బడంగ్ పేట్ కార్పొరేషన్ కార్యాలయంలో ముందు టిఆర్ఎస్ అధ్యక్షులు రామిడి రామ్ రెడ్డి ఆధ్వర్యంలో స్వర్గీయ పటోళ్ల ఇంద్రారెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి తో పాటు ప్రజా ప్రతినిధులు పాల్గొని ఇంద్రా రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ.... తెలంగాణ ప్రజల ఆకాంక్షను మొదటగా గుర్తించి మలి దశ ఉద్యమాన్ని ప్రారంభించడానికి స్ఫూర్తిగా నిలిచిన మహనీయులు అని అన్నారు.స్వర్గీయ ఇంద్రారెడ్డి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వారి అడుగుజాడల్లో నియోజకవర్గ ఎమ్మెల్యే స్థానిక విద్యాశాఖ మంత్రి అమ్మ అని పిలిస్తే పలికే సబితమ్మ రాష్ట్ర ప్రజలకు నియోజకవర్గ ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నారని అన్నారు. టిఆర్ఎస్ అధ్యక్షులు రామిడి రామ్ రెడ్డి ఇంద్రా రెడ్డి జయంతి సందర్భంగా నిరుపేదలకు పండ్లు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నర్సింహారెడ్డి, కార్పొరేటర్లు సుర్ణగంటి అర్జున్, పెద్దబావి శ్రీనివాస్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, సుక్క శివ కుమార్, భీమిడి స్వప్న జంగారెడ్డి, కో ఆప్షన్ సభ్యులు రఘునందన చారి, మర్రి జగన్మోహన్ రెడ్డి, ఖలీల్ పాషా, కార్పొరేషన్ టీఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు రామిడి రాంరెడ్డి, నాయకులు బోయపల్లి శేఖర్ రెడ్డి, లిక్కి కృష్ణ రెడ్డి, రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, పుట్టగళ్ల సంతోష్ కుమార్, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వాసవీ క్లబ్ కు అవార్డుల పంట




మంచిర్యాల బ్యూరో, అక్టోబర్ 04, ప్రజాపాలన : మంచిర్యాల వాసవీక్లబ్ 2021 సంవత్సర కాలంలో నిర్వహించిన వివిధ సేవా కార్యక్రమాలకు గాను ఆదివారం మంచిర్యాల విశ్వనాథ ఆలయ కాలక్షేప మండపంలో నిర్వహించిన పుల్లారీస్ రీకాల్లో అవార్డుల పంట పండింది. వివిధ సేవా కార్యక్రమాలను అంతర్జాతీయ వాసవీక్లబ్ సేవలు అందించినందుకు గాను బెస్ట్ వాసవీక్లబ్ అవార్డు, ఫస్ట్ బెస్ట్ క్లబ్ అధ్యక్షుడు, ఫస్ట్ బెస్ట్ క్లబ్ సెక్రటరీ, ఫస్ట్ బెస్ట్ క్లబ్ ట్రెజరర్ అవార్డులతో పాటు బెస్ట్ ఫోటో బ్యానర్ డిస్ప్లే అవార్డు, బెస్ట్ ఫోటో ఆల్బమ్ అవార్డు, బెస్ట్ సాక్ అవార్డు, బెస్ట్ సర్వీస్ అవార్డు, బెస్ట్ వికెఎస్పి, బెస్ట్ కేసిజిఎఫ్ అవార్డులను సొంతం చేసుకుంది. అదే విధంగా మంచిర్యాల వాసవీ వనితా క్లబ్ కు సెకండ్ బెస్ట్ అధ్యక్షురాలు, సెకండ్ బెస్ట్ కార్యదర్శి, సెకండ్ బెస్ట్ కోశాధికారి, బెస్ట్ బ్యానర్ ప్రజెంటేషన్ అవార్డు, బెస్ట్ మెంబర్ షిప్ గ్రోత్ అవార్డులు , లక్షెట్టిపేట వనితా క్లబ్ కు సెకండ్ బెస్ట్ బ్యానర్ ప్రజెంటేషన్, శ్రీరాంపూర్ వాసవీ క్లబ్ కు బెస్ట్ రిజిస్ట్రేషన్ అవార్డులను దక్కించుకున్నాయి. ఈ రికాల్ కార్యక్రమంలో పలువురు చిన్నారుల కళావృత్యాలు, సురేష్ బృందం ఆలపించిన ఆర్కెస్ట్రా చూపరులను ఆకట్టుకున్నాయి.

## ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు



ఎర్రుపాలెం అక్టోబరు 04, ప్రజాపాలన ప్రతినిధి: ఖమ్మంజిల్లా అభివృద్ధి ప్రదాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డైనమిక్ లీడర్ రాష్ట్ర రవాణా శాఖ మాత్యులు శ్రీ పువ్వాడ అజయ్ కుమార్ ఆదేశానుసారం మధిర నియోజకవర్గ ప్రజల ఆశాజ్యోతి అనునిత్యం ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ఖమ్మం జిల్లా జడ్పీ చైర్పర్సన్ శ్రీ లింగాల కమల్ రాజు నాయకత్వంలో నూతనంగా ఏర్పడిన ఎర్రుపాలెం మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పం బి సాంబశివరావు ఆధ్వర్యంలో ఎర్రుపాలెం టిఆర్ఎస్ పార్టీ ఆఫీసు నందు ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా అధ్యక్షులు వారు మాట్లాడుతూ నిన్న మధిర లో జరిగిన ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేస్తూ భవిష్యత్ కాలంలో టిఆర్ఎస్ పార్టీని కుల మత వర్గాలకు అతీతంగా మరింత బలోపేతం చేసేందుకు మీ అందరి సహకారంతో నా వంతు కృషి చేస్తానని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వక్తలందరూ నూతనంగా ఏర్పడిన మండల అనుబంధ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ పార్టీ కార్యక్రమాలను ప్రజలకు చేరువయ్యేలా కృషి చేయాలని శ్రీ లింగాల కమల్ రాజు నాయకత్వం మరింత బలోపేతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ %ఎష్ఘుఋఘు% రామకృష్ణ %స్ఘుతీబ% ఎంపిపి శ్రీమతి దేవరకొండ శిరీష జెడ్ పి టి సి కవిత స్థానిక సర్పంచ్ అప్పారావు మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి వివిధ గ్రామాల సర్పంచులు భాస్కర్ రెడ్డి పురుషోత్తం రాజు పెద్ద గోపవరం ఎం పి టి సి కిషోర్ బాబు అనుబంధ కమిటీ ల బీసీ సెల్ అధ్యక్షులు కత్తి నాగేశ్వర్ రావు ఎస్సీ సెల్ అధ్యక్షులు %అఋజుఘఅబతీఅ% భాస్కర్ మైనార్టీ సెల్ అధ్యక్షులు బాజీ గారు టిఆర్ఎస్ పార్టీ యువజన శాఖ అధ్యక్షులు కొండే పా టి సాంబశివరావు ,మండల మరియు అనుబంధ కమిటీల సభ్యులు తక్కిళ్ళ పాటి వెంకటేశ్వర రావు %ఋఅనతీబ% రవి దేవరకొండ రవి టిఆర్ఎస్ పార్టీ నాయకులు మురళి గారు కృష్ణా రెడ్డి తిరుపతి రావు %బతీఘఎఘ% ప్రకాష్ మరియు టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిరుద్యోగులపై లాఠీ చార్జీ.. నాగర్ గూడలో కాంగ్రెస్ నిరసన



హైదరాబాద్ అక్టోబరు 04, ప్రజాపాలన ప్రతినిధి: కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు నిరుద్యోగుల జంగ్ సైరన్ కార్యక్రమంలో భాగంగా శనివారం నాడు విద్యార్థులపై లాఠీ ఛార్జ్ చేయడం హేయమైన చర్య అని కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. నిరుద్యోగుల జంగ్ సైరన్ లో శాంతి యుతంగా పాల్గొన్న నిరుద్యోగలపై పోలీసులు లాఠీ చార్జి చేసి విచక్షణా రహితంగా కొట్టిన విషయం తెలిసిందే. దీనికి నిరసనగా రంగారెడ్డి జిల్లా పరిధిలోని కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో ఆదివారం నాడు నాగర్ గూడ కూడలిలో కేసిఆర్ మరియు కెటిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి మాచనపల్లి రామిరెడ్డి, సురెందర్ రెడ్డి, అధికార ప్రతినిధి పామెన భీమ్ భరత్, సీనియర్ నాయకులు జనార్ధన్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి భార్గవ్ రామ్, చేవెళ్ల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపల్లి పెంటారెడ్డి, షాబాద్ మండల ఉపాధ్యక్షుడు చందనవెల్లి యాదయ్య, సీనియర్ నాయకులు రాంచందర్, మాజీ సర్పంచ్ మన్మరి సత్యనారాయణ, మాజీ మండల అధ్యక్షుడు అక్తర్ భాయి, చర్లగూడెం మాజీ సర్పంచ్ మల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ మెంబెర్స్ వివిధ గ్రామాల యంపిటిసిలు సర్పంచ్ లు మరియు నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి మండల బిజెపి గిరిజన మోర్చా కమిటీలు నియమించుకోవాలి:

### జిల్లా గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి మాలోత్ బాలునాయక్



నెల్లికుదురు , అక్టోబరు 04, ప్రజాపాలన ప్రతినిధి : మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం బిజెపి పార్టీ కార్యాలయంలో గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బాలు నాయక్ మండల ప్రధాన కార్యదర్శి ఎడ్ల మహేష్ గిరిజన మోర్చా మండల అధ్యక్షులు అంగోత్ యాకయ్య ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో బాలు నాయక్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి మండలంలో గిరిజన మోర్చా కమిటీల ను బలంగా నియమించాలని గిరిజనులకు బిజెపి ప్రభుత్వం మంచి చోటు కల్పిస్తుందని బడుగు బలహీన గిరిజనులకు అభివృద్ధికి బీజేపీ ప్రభుత్వంతో నేనని పలికారు ఈ సమావేశంలో కార్యదర్శి భూక్యా కోటేష్, గణేష్ భూక్యా అనిల్ జిలకర మహేష్ తదితరులు పాల్గొన్నారు

## దేవినేని జనార్ధన్ మరణంతో కమ్యూనిస్టు శ్రేణుల దిగ్భ్రాంతి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలూరుపాడు, అక్టోబరు 04, ప్రజాపాలన ప్రతినిధి: ,,,,, నిరంతర ప్రజా సేవకుడు మంచితనానికి మారుపేరు నిబద్ధతతో కూడిన నాయకుని కోల్పోయామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు తెలిపారు గుండెపోటుతో ఏఐటీయూసీ మండల కార్యదర్శి జనార్ధన్ మరణించటం సిపిఐ పార్టీకి తీరని లోటని వారి మృతదేహానికి జెండా కప్పి నివాళులర్పించారు అనంతరం మాట్లాడుతూ మండలంలో కార్మిక ఉద్యమాలకు నాయకత్వం వహించి సంఘం అభివృద్ధికి ఎంతో కృషి చేశారని చిన్ననాటి నుంచి కమ్యూనిస్టు పార్టీలో క్రియాశీలకంగా పని చేసి పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించే వాడని దేవినేని జనార్ధన్ గారి మరణం కమ్యూనిస్టు పార్టీ కి తీరనిలోటని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి అండగా ఉంటాం అని తెలిపారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా మాట్లాడుతూ అనునిత్యం పార్టీ కోసం కష్టపడి సింగరేణి కార్మికుడిగా పలు ఉద్యమాలకు నాయకత్వం వహించి పదవి విరమణ అనంతరం



రాజకీయాలకతీతంగా తన వంతు సహాయం కోరినవారికి చేసేవాడని నిత్యం పేదల మధ్య ఉంటూ అంగన్వాడి మిడ్ డే మీల్స్ సంగం బలోపేతం చేయటంలో జనార్ధన గారు కీలక పాత్ర పోషించారని వారి మరణం ఈ ప్రాంత కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటని వారి కుటుంబానికి సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి పక్షాన సంతాపం తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ , సిపిఐ వైరా డివిజన్ నాయకులు భానోత్ విజయ బాయ్ ,ఏఐటీయూసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి గుత్తుల సత్యనారాయణ ,సిపిఐ వైరా నియోజకవర్గ కార్యదర్శి ఎర్ర బాబు ,మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు, సిపిఐ జిల్లా నాయకులు చంద్ర నరేంద్ర కుమార్ , ఎల్లంకి మధు, గుండే పిన్ని మధు , బెజవాడ సీతయ్య, షేక్ నాగుల్ మీరా ,కిలారిముత్యాలు ,సిరిపురపు వెంకటేశ్వర్లు ,గార్లపాటి వీరభద్రం ,పొన్నెకంటి వెంకటేశ్వర్లు ,యాస రోశయ్య ,గుడిమెట్ల సీతయ్య ,వల్ల మల్ల సామేలు ,తదితరులు నివాళులర్పించారు.

## జూలూరుపాడు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన నీతి అయోగ్ డైరెక్టర్ మరియు జిల్లా వైద్యాధికారి




భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబరు 04, ప్రజాపాలన ప్రతినిధి:జూలూరుపాడు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నీతి అయోగ్ డైరెక్టర్ డాక్టర్ భూక్య దేవి ప్రసాద్ మరియు జిల్లా వైద్య అధికారిని డాక్టర్ శిరీష సందర్శించారు,మత శిశు మరణాల గురించి డ్యూటీ డాక్టర్ ని అడిగి తెలుసుకున్నారు,సుఖ ప్రసవాలు ఆస్పత్రిలోనే జరిగేలా కృషి చేయాలని వైద్య సిబ్బందికి ఆదేశించారు. గర్భిణీ స్త్రీలు,చిన్నపిల్లల్లో ఎనిమియా గురించి తీసుకుంటున్న చర్యలు ఏ విధంగా ఉన్నాయని ఆరా తీశారు, ఆస్పత్రి మొత్తం కలియ తిరుగుతూ ప్రతి వార్డును స్వయంగా పరిశీలించారు,ఆస్పత్రిలో రోగులకు వైద్య సిబ్బంది అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు, జూలూరుపాడు మండలం లో 100% వ్యాక్సిన్ పూర్తి చేసి జిల్లాలో ప్రథమ స్థానాన్ని నిలిపిన డాక్టర్ వీరబాబు ను అభినందించారు అనంతరం ఆస్పత్రి రికార్డులను తనిఖీ చేశారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ: ప్రభుత్వాసుపత్రిలో వైద్య సిబ్బంది రోగులకు అందిస్తున్న సేవలను స్వయంగా పరిశీలించడం జరుగుతుందని అదేవిధంగా సబ్ సెంటర్ , అంగన్వాడి సెంటర్ లో గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న సేవలు చంటి పిల్లలకు పోషకాహార విషయంలో తీసుకుంటున్న జాగ్రత్తలను పరిశీలిస్తున్నామన్నారు ఆసుపత్రి సేవలు బాగున్నాయని ఇంకా మెరుగైన సేవలు అందించడానికి ఏం చేయాలనే విషయంపై జిల్లా వైద్య అధికారులతో చర్చిస్తామని అన్నారు.

## గ్రామ అభివృద్ధికి అహర్నిశలు కృషి

### మూలమాడ గ్రామ సర్పంచ్ కందాడ సుభాన్ రెడ్డి



వికారాబాద్ బ్యూరో 04 అక్టోబర్ ప్రజాపాలన : గ్రామ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నానని మూలమాడ గ్రామ సర్పంచ్ కందాడ సుభాన్ రెడ్డి అన్నారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ.. గ్రామంలో ఇప్పటి వరకు స్మశానవాటిక, డంపింగ్ యార్డు, కంపోస్ట్ షెడ్ వంటి పనులను పూర్తి చేశానని పేర్కొన్నారు. పాపిరెడ్డి ఇంటి దగ్గర కల్వర్ట్ నిర్మాణం చేశానని వివరించారు. ఎస్సీ వాడలో లక్ష రూపాయల నిధులతో అండర్ డ్రైనేజీ నిర్మాణం పూర్తయ్యిందని స్పష్టం చేశారు. పల్లె ప్రకృతిలో భాగంగా గ్రామాంతర్గత రోడ్లలో ఏర్పడిన గుంతలను మట్టితో పూడ్చామని చెప్పారు. ఊరి బయటి నుండి వచ్చే మోరీకి 30 ట్రిప్పుల ట్రాక్టర్ల మట్టి కొట్టాల్సి వచ్చిందని ఉద్ఘాటించారు. గ్రామంలో 3 మినీ ట్యాంకులను నిర్మించారు. వాటర్ ట్యాంకుకు రంగులు వేయించామన్నారు. గ్రామాభివృద్ధికి వచ్చిన నిధులు జీతాలు, కరెంట్ బిల్లు, కాలిన మోటర్ల రిపేరింగుకే సరిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాభివృద్ధికి ప్రతి నెల 56 వేల రూపాయలు మాత్రమే వస్తున్నాయని వివరించారు. పాఠశాలల భవనాలకు సున్నం వేయించడానికి 40 వేల రూపాయలు ఖర్చయ్యాయని వివరించారు.

## డివిజన్లో కొత్త ట్రాన్స్ ఫారం అమర్చిన కార్పొరేటర్ మద్ది యుగంధర్ రెడ్డి



మేడిపల్లి, అక్టోబరు 04, ప్రజాపాలన ప్రతినిధి: విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్11వ డివిజన్ బుద్ధానగర్లో స్థానిక కార్పొరేటర్ మద్ది యుగంధర్ రెడ్డి 100%ఎఱ% కొత్త ట్రాన్స్ ఫారంను ఏర్పాటు చేశారు. డివిజన్లో జనావాసాలు పెరగడం వల్ల విద్యుత్ వినియోగం చాల పెరిగింది. విధ్యుత్ వినియోగానికి సప్లయ్ కి సరిపడా ట్రాన్సఫార్మర్లు లేక ఉన్న కొద్ది ట్రాన్సఫార్మర్ల పై లోడ్ పడి ప్రతిసారి లోఓల్టేజి సమస్యతో కరెంటు ట్రిప్ అయి ఇండ్లలో ఉన్న కరెంటు వస్తువులు కాలిపోతున్నాయి.ఈ సమస్యను కాలనీ వాసులు కార్పొరేటర్ మద్ది యుగంధర్ రెడ్డి దృష్టికి తీసుకురాగా కార్పొరేటర్ తక్షణమే స్పందించి అధికారులతో చర్చించి సమస్యకు శాశ్వతంగా పరిష్కారించడానికి రోడ్డు నంబర్ 2 వద్ద గద్దె నిర్మించి100%ఎఱ% కొత్త ట్రాన్స్ ఫారంను ప్రారంభించారు. సమస్య పరిష్కరానికి సహకరించి మున్సిపల్ కార్పొరేషన్ విద్యుత్ అధికారులకు, సిబ్బందికి కార్పొరేటర్ ధన్యవాదాలు తెలియజేశారు.

ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| గణేష్ | బాలాపూర్ | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| జి.వి. శైలజ | శేర్లింగంపల్లి | 8919627871 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492417684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| ఓ.వి.దుర్గారావు | భద్రాద్రి కొత్తగూడెం | 9581872881 |
| జె.రాంబాబు | అశ్వరరావుపేట | 9505678245 |
| బి.శ్రీకాంత్ | భద్రాచలం | 9398430470 |
| సి.సుధీర్‌కుమార్ | సుజాతనగర్ | 9701992529 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కె.సత్యం | పటాన్‌చెరు | 9866500289 |
| కోన.నరసింహారావు | మధిర రూరల్ | 9949426541 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్యా.శ్రీను | బోనకల్ | 868810293 |
| రత్నకిషోర్ నందు | ఎర్రుపాలెం | 7416156349 |


## పట్టణ అభివృద్దే ప్రథమ లక్ష్యం

### మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్



వికారాబాద్ బ్యూరో 04 అక్టోబర్ ప్రజాపాలన : పట్టణ అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేస్తున్నామని మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్ అన్నారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని 5వ వార్డు కౌన్సిలర్ పల్గుట్ట ప్రవళిక క్రిష్ణ ఆధ్వర్యంలో కొత్రేపల్లి గ్రామంలోని కొత్తకాలనీలో సైడ్ డ్రైనేజీ నిర్మాణానికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..మున్సిపల్ పరిధిలో ఏ సమస్య ఉన్న వెంటనే నా దృష్టికి తేవాలని సూచించారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా అభివృద్ధి పనులను అంచెలంచెలుగా చేపడుతున్నామని స్పష్టం చేశారు. పలు వార్డులలో సిసి రోడ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని గుర్తు చేశారు. 5వ వార్డు కౌన్సిలర్ పల్గుట్ట ప్రవళిక క్రిష్ణ మాట్లాడుతూ..3 లక్షల మున్సిపల్ అభివృద్ధి నిధులతో సైడ్ డ్రైనేజీ నిర్మాణాన్ని కొత్తకాలనీలో మొట్టమొదటి పనిని చేపడుతున్నామని వివరించారు. జంగని హనుమంతు ఇంటి నుండి మేన్ రోడ్డు వరకు 76 మీటర్ల పొడవు సైడ్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టనున్నామని అన్నారు. కాంట్రాక్టర్ చింతకింది ప్రశాంత్ ఈ నిర్మాణాన్ని పూర్తి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రమేష్, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, కౌన్సిలర్ చిట్యాల అనంత్ రెడ్డి, మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్ అఫ్జల్ పాష (షకీల్), మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూరు నియోజకవర్గం చేయాలి: గుగ్గిళ్ళ పీరయ్య



నెల్లికుదురు అక్టోబరు 04, ప్రజాపాలన ప్రతినిధి : మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు గుగ్గిళ్ల పిరయ్య స్థానిక మండల ఎమ్మార్పీఎస్ నాయకులు బిర్రు యాకయ్య తో కలిసి జిల్లాలోని తొర్రూర్ డివిజన్ ను అసెంబ్లీ నియోజకవర్గంగా ప్రకటించాలని దీనిని ఎస్సీలకె ఎమ్మెల్యేరిజర్వేషన్ కల్పించాలని ప్రభుత్వాని ఆయనడిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిలకర యాలాద్రి శ్రీను ప్రకాష్ కన్నా రమేష్ తదితరులు పాల్గొన్నారు

## మాల మహానాడు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మేక వెంకన్న



హైదరాబాద్ అక్టోబర్ 4 ప్రజాపాలన ప్రతినిధి: మాల మహానాడు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మేక వెంకన్న అధ్యక్షతన మాలల రాజ్యాధికార సదస్సు సూర్యాపేట జిల్లాలోని గాంధి పార్క్ నందు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి చెన్నయ్య మరియు రాష్ట్ర అధ్యక్షుడు తాళ్లపల్లి రవి పాల్గొన్నారు.మొదట అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసశారు. అంబేద్కర్ విగ్రహం నుంచి గాంధీ పార్క్ వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య మాట్లాడుతూ ఎస్సి వర్గీకరణకు వ్యతిరేకంగా మాలలందరూ ఏకమై పోరాడాలని పిలుపునిచ్చారు. మాలలు భేదాభిప్రాయాలు పక్కన పెట్టి ఐక్యతతో ఉండి వర్గీకరణ జరగకుండా కలిసికట్టుగా కృషి చేయాలనీ తెలిపారు. ఈ సదస్సులో మేక వెంకన్న మాల మహానాడు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్బంగా చెన్నయ్య శాలువా కప్పి గజమాలతో సత్కరించారు. అదే విధంగా మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు తాళ్లపల్లి రవి మాట్లాడుతూ మాలలందరూ ఐక్యమత్యంగా ఉండి బహుజన రాజ్యాధికార దిశగా పయనించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగి ఆనంద్ రావు సూర్యాపేట మాల మహానాడు మహిళా అధ్యక్షురాలు పిట్టల భాగ్యమ్మ, ప్రధాన కార్యదర్శి జ్యోశ్నా రాజ్, మాల మహానాడు త్రిపురారం మండల అధ్యక్షురాలు స్వర్ణలత, కోదాడ నియోజకవర్గ అధ్యక్షురాలు గ్యాదరి ఎల్లమ్మ, విజయవాడ సిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ బొమ్మల నరేష్ బాబు , యస్ శోభన్ మల్లిక్ , యస్ శ్యామ్ కుమార్, కె. జోజి వరప్రసాద్, డి.ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ చీరల పంపిణీ



ఇబ్రహీంపట్నం అక్టోబర్ 4 ప్రజా పాలన ప్రతినిధి : ఇబ్రహీంపట్నం మున్సిపల్ పరిధిలోని సీతారాం పేట్ గ్రామాలలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బతుకమ్మ చీరల పంపిణీ ఈ కార్యక్రమం ఈరోజు మున్సిపాలిటీ లోని 7వ వార్డు లో కౌన్సిలర్ కొండ్రు శ్రీ లత రాంబాబు మరియు సింగిల్ విండో చైర్మన్ సుదర్శన్ రెడ్డి మరియు వ్యవసాయ అధ్యక్షులు జనార్ధన్ రెడ్డి , రామకృష్ణ రెడ్డి , యాదిరెడ్డి , రామ్ రెడ్డి , ప్రభాకర్ రెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి , రవీందర్ , కృష్ణ , గణేష్ మరియు తదితరులు చీరల పంపిణీ కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది.

## కొత్తపాలెంలో వంగవీటి మోహన రంగా విగ్రహ ఆవిష్కరణ చేసిన వంగవీటి రాధా



ఎర్రుపాలెం అక్టోబరు 04, ప్రజాపాలన ప్రతినిధి: ఎర్రుపాలెం మండలం లోని కొత్తపల్లి గ్రామంలో వంగవీటి మోహన రంగా విగ్రహాన్ని ఆయన కుమారుడు వంగవీటి రాధా ఆదివారం రోజున ఆవిష్కరించారు.ఎర్రుపాలెం మండలం కొత్తపాలెంలో వంగవీటి రాధా ఈ సందర్భంగా మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు.టీడీపీ నేత, దివంగత వంగవీటి మోహన రంగా తనయుడు వంగవీటి రాధాకృష్ణ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎర్రుపాలెం మండలం కొత్తపాలెం లో రాత్రి నిర్వహించిన మోహనరంగా విగ్రహావిష్కరణ అనంతరం రాధాకృష్ణ ఆసక్తికర కామెంట్లు చేశారు. నేడు పుట్టిన కులాన్ని తిట్టడం ప్రతి అడ్డమైనోడికి ఫ్యాషన్ అయిపోయింది. వాళ్లేదో గొప్పగా భావిస్తూ.. పుట్టిన కులాన్ని వెటకారం చేస్తున్నారు.“నా తండ్రి రంగాను అన్ని వర్గాల ప్రజలు గుండెల్లో పెట్టుకున్నారు. తరాలు మారినా, యుగాలు మారినా ధరిత్రి ఉన్నంత వరకు రంగా ఉంటారు.” అని రాధా చెప్పుకొచ్చారు. “రంగా కాపులకు ఆరాధ్యదైవమైతే.. అన్ని వర్గాల పేదల గుండె చప్పుడు. మన నాయకుడు రంగాని మనం కాపాడుకోలేక పోయాం. ఇప్పుడు అయినా ఆవేశం తగ్గించి ఆలోచనతో ఉన్న నాయకులను అయినా కాపాడుకోమని కోరుతున్నా. నేడు పుట్టిన కులాన్ని తిట్టడం ప్రతి అడ్డమైనోడికి ఫ్యాషన్ అయిపోయింది. వాళ్లేదో గొప్పగా భావిస్తూ.. పుట్టిన కులాన్ని వెటకారం చేస్తున్నారు.“ ఈ కులం వారంతా ఐక్యంగా ఉంటే ప్రభుత్వాలనే పడగొట్టే సత్తా ఉంది. ఐకమత్యమే బలం.. ఉన్నవారిని అయినా కాపాడుకోండి.” అని రాధా ఘాటుగా స్పందించారు.

## బతుకమ్మ చీరలు పంపిణీ చేసిన కార్పొరేటర్



మేడిపల్లి, అక్టోబర్4 (ప్రజాపాలన ప్రతినిధి) దసరా పండుగ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఏటా అర్హులైన ఆడపడుచులకు ఉచిత బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా హబ్సిగూడ డివిజన్లో ఏర్పాటు చేసిన బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ కక్కిరెణి చేతన హరిష్ ముఖ్యఅతిథిగా పాల్గొని డివిజన్లోని గణేష్ నగర్ కాలనీకమ్యూనిటీ హాలు మరియు శ్రీనివాసపురం కమ్యూనిటీ హాలులో ఆడపడుచులకు చీరలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రుద్ర శేఖర్, అరవింద్ క్రిష్ణగౌడ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి చెల్లోజు ఎల్లాచారి, డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు రాగి లత వెంకట్ రెడ్డి, ముశిగంపల శివగౌడ్, జిహెచ్ఎంసి సిబ్బంది రాము, విఆర్ఏ శ్రీనివాస్, రమేష్, పద్మ రేణుక పాల్గొన్నారు.

## బతుకమ్మ చీరలను పంపిణీ చేసిన ఎంపిపి



మంచిర్యాల బ్యూరో, అక్టోబర్04, ప్రజాపాలన : మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దసరా కానుకగా తెలంగాణ ఆడపడుచుల కోసం పంపిణీ చేస్తున్న బతుకమ్మ పండుగ కానుక చీరలను దండేపల్లి ఎంపీపీ గడ్డం శ్రీనివాస్ సోమవారం స్థానిక మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా వ్యాధి లాంటి విపత్కర పరిస్థితుల్లో పేదల కొరకు ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు పెన్షన్లు, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, కెసిఆర్ కిట్, రైతుబంధు, రైతు బీమా లాంటి సంక్షేమ పథకాలు విజయవంతంగా అమలుచేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రతీ ఆడబిడ్డ మోహంలో చిరునవ్వును చూడాలన్నదే ముఖ్యమంత్రి కేసీఆర్ ఆకాంక్ష అని , రూ.333 కోట్లు ఖర్చు చేసి ఈ సారి ప్రత్యేకంగా 30 రంగులు, 20 రకాల డిజైన్లతో బతుకమ్మ చీరలు అందజేయడం జరుగుతుందని అన్నారు.రాష్ట్రంలో తెల్ల రేషన్ కార్డు కలిగి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఆడబిడ్డలకు చేనేత చీరలను పంపిణీ చేయనున్నట్లు అన్నారు. హార్హులైన ప్రతి ఒక్కరూ బతుకమ్మ చీరలను తీసుకొని కుటుంబ సభ్యులతో సుఖ సంతోషం గా బతుకమ్మ, దసరా పండుగలు జరుపుకోవాలని కోరారు. ముందస్తుగా అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

## పరీక్షలు రద్దు చేయాలంటూ విద్యార్థుల ర్యాలీ

### సిలబస్ పూర్తి చేయకుండా పరీక్షలు ఎలా పెడతారన్న ఎస్ఎఫ్ఐ




మంచిర్యాల బ్యూరో, అక్టోబర్ 4, ప్రజాపాలన :ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు రద్దు చేయాలంటూ ఎస్ఎఫ్ఐ ఆద్వర్యంలో సోమవారం విద్యార్థులు లక్షెట్టిపేట పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ నుండి ఉత్కూర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం జాతీయ రహదారి పైన మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వ్యాప్తంగా అక్టోబర్ 25వ నుండి ఇంటర్మీడియట్ విద్యార్థులకు మొదటి సంవత్సరం పరీక్ష నిర్వహించాలని ఇంటర్ బోర్డు టైంటేబుల్ విడుదల చేసిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గత 18 నెలలుగా కరోనా తీవ్ర రూపంలో విజృంభించిందని , ఫలితంగా రాష్ట్రంలో విద్యాసంస్థలు మూతపడ్డాయి కాబట్టి పాఠాలు చెప్పకుండా పరిక్షలు ఏలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. పోయినేడు విద్యార్థులు పరీక్షలు నిర్వహించడానికి అవకాశం లేకపోవడంతో 2019-2020 విద్యా సంవత్సరం విద్యార్థులను రాష్ట్ర ప్రభుత్వం ప్రమోట్ చేసిందని గుర్తుచేశారు. అదేవిధంగా 2020-2021 విద్యా సంవత్సరం కూడా పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులను ప్రమోట్ చేశారని ఐతే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం మార్చుకొని కార్పొరేట్ కళాశాలల కోసం పరీక్షలు సిద్ధం చేస్తుందని విమర్శించారు. అదేవిధంగా 18 నెలల కాలంలో ప్రభుత్వ కాలేజీల్లో 1700 గేస్ట్ లెక్చరర్ పోస్టులు రెన్యూవల్ చేయలేదని ,.దింతో ప్రభుత్వ కాలేజీల్లో ఆన్లైన్ లో కూడా తరగతులు జరగలేదని అన్నారు. లెక్చరర్ లేక పాఠాలు జరగక టీవీ పాఠాలు అర్థం కాక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు..కరోనా తీవ్రత తగ్గడంతో మళ్ళీ విద్యాసంస్థల ప్రారంభం అయ్యాయని ,. కానీ ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్, గురుకులాలు ప్రారంభం కాలేదన్నారు. కార్పొరేట్ కాలేజీలకు ర్యాంకుల ప్రచారం చేసుకొని , వారి వ్యాపార సామ్రాజ్యం పెంచుకోవడం తప్ప పరీక్షలు దేనికి ఉపయోగపడవని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అజయ్, చిన్న, రాకేష్, మనోజ్, స్వాతి, సుప్రియ, పల్లవి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర పథకాల పై ఫోటో ఎగ్జిబిషన్



మంచిర్యల బ్యూరో, అక్టోబర్ 04, ప్రజాపాలన:ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 7 సంవత్సరాల పాలన కాలంలో తీసుకున్న విప్లవాత్మక నిర్ణయాలు, సంస్కరణలు, సంక్షేమం పై మంచిర్యాల పట్టణంలోని అల్ఫోర్స్ జూనియర్ కళాశాలలో సోమవారం ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ఆర్టికల్ 370 రద్దు, ముస్లిం మహిళల కోసం త్రిపుల్ తలాక్ చట్టం, రామమందిర నిర్మాణం, దేశవ్యాప్త ప్రజలందరికీ ఉచిత కరోనా టీకా, నూతన విద్యా విధానం, దేశ వ్యాప్తంగా ప్రతి జిల్లాకు మెడికల్ కళాశాల, నూతన వ్యవసాయ చట్టాలు, కరోణ కష్టకాలంలో దేశ ప్రజలందరికి ఉచిత రేషన్ అందించడం వంటి తదితర అంశాలపై ప్రజలకు ,విద్యార్థుల కు అర్థం అయ్యేలా పోటో లను ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు రఘునాథ్, బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి తులా ఆంజనేయులు, పట్టణ అధ్యక్షులు వంగపల్లి వెంకటేశ్వర్ రావు, బియ్యాల సతీష్ రావు పట్టి వెంకట కృష్ణ, జోగుల శ్రీదేవి, అమిరిషెట్టి రాజు, తోట మల్లికార్జున్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## మండల సంస్థాగత సభ్యుల ప్రమాణ స్వీకారం



బోనకల్, అక్టోబరు 04, ప్రజాపాలన ప్రతినిధి: మధిర లో జరిగిన సంస్థాగత సభ్యుల ప్రమాణ స్వీకారం ఏర్పాటు చేసిన మధిర నియోజకవర్గ ఇన్చార్జి లింగాల కమల్ రాజు ఆధ్వర్యంలో రాష్ట్ర పార్టీ కేసీఆర్ ఆదేశం మేరకు వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశానుసారం జరిగిన బహిరంగ సభకు హాజరై జయప్రదం చేసిన నియోజకవర్గ ప్రజలకు, బోనకల్లు మండలంలోని అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులకు, టిఆర్ఎస్ కార్యకర్తలు మరియు అభిమానులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేసినందుకు బోనకల్ మండలం టిఆర్ఎస్ పార్టీ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. నూతనంగా ఎన్నిక కాబడిన కమిటీలు టిఆర్ఎస్ పార్టీ మధిర నియోజకవర్గ ఇన్చార్జి లింగాల కమల్ రాజు ఆదేశానుసారం పార్టీ మాపై నమ్మకం తో మాకు ఈ బాధ్యతలు అప్పజెప్పి నందుకు శక్తివంతంగా పనిచేసి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తాము. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చేబ్రోలు మల్లికార్జున రావు, మండల కార్యదర్శి మోదుగుల నాగేశ్వరావు , మండల రైతు కన్వీనర్ వేమూరి ప్రసాద్, మండల రైతు సంఘం అధ్యక్షుడు కాకాని శ్రీనివాస్ రావు, మాజీ జెడ్పిటిసి భానోత్ కొండ ,కార్మిక సంఘం అధ్యక్షులు బంధం నాగేశ్వరావు, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు మూడవత్ సైదా, రావినూతల సర్పంచి కొమ్మినేని ఉపేందర్, చిన్న బీరవల్లి సర్పంచ్ పేరుబత్తిన శాంతయ్య, మండల కమిటీ సభ్యులు పుష్కల సురేష్, యార్లగడ్డ రమేష్ , దుర్గిబోయిన నాగయ్య, దారగాని నారాయణ, కొమ్మినేని సత్యనారాయణ, కేతినేని సత్యనారాయణ,మైనార్టీ నాయకులు షేక్ ప్రింటు సాహెబ్, షేక్ సైదా మరియు బీసీ సంఘం బోయినపల్లి రామయ్య పాల్గొన్నారు.

## అర్హులైన ఆడపడుచులకు బతుకమ్మ చీరలు కార్పోరేటర్ శ్రీవాణి వెంకట్రావు



మేడిపల్లి, అక్టోబర్4 (ప్రజాపాలన ప్రతినిధి) : దసరా పండుగను పురస్కరించుకొని తెలంగాణ ప్రభుత్వం అర్హులైన ఆడపడుచులకు బతుకమ్మ చీరల పంపిణీ నిర్వహిస్తోంది. ఈ మేరకు రామంతాపూర్ డివిజన్లో ఏర్పాటు చేసిన బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని డివిజన్లోని ఎండోమెంట్ కాలనీలో మరియు ఆర్టీసీ కాలనీ మీ సేవ కమ్యూనిటీ హాలులో అర్హులైన ఆడపడుచులకు కార్పొరేటర్ చీరలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రామంతాపూర్ డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు తాళ్ల మంగమ్మ గౌడ్ పాల్గొన్నారు.

## కొత్త జిల్లాల తరహాలోనే కొత్త మండలాలకు భవనాలు సమకూర్చండి

### శాసన మండలి వర్షాకాల సమావేశాల్లో కోరిన మాజీ మంత్రి ఎంఎల్సీ డా.పట్నం మహేందర్ రెడ్డి



వికారాబాద్ బ్యూరో 04 అక్టోబర్ ప్రజాపాలన : తెలంగాణ రాష్ట్రంలో కొత్త జిల్లాలు, కొత్త మండలాలను ఏర్పాటు చేసిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందని మాజీ మంత్రి ఎంఎల్సీ డా.పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. సోమవారం శాసన మండలి వర్షాకాల సమావేశంలో కోరారు. ప్రభుత్వ కార్యాలయాలలో ఏర్పాటు చేసిన మౌలిక సదుపాయాలను అన్ని మండల కేంద్రాల్లోనూ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. శాసనమండలి వర్షాకాల సమావేశాల్లో భాగంగా పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును అయన ప్రశ్నోత్తరాల సమయంలో కొత్త మండల పరిషత్ లలో భవనాలు, కార్యాలయాల కోసం ప్రశ్నించారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా తో పాటు తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన మండలాలకు మండల పరిషత్, రెవెన్యూ తదితర కార్యాలయాలను ఏర్పాటు చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ 500 కోట్ల నిధులను జిల్లా మరియు మండల పరిషత్తుల నిర్మాణాల కోసం కేటాయించారని వివరించారు. త్వరలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీలతో సమావేశం నిర్వహించి విధానాలను రూపొందించి భవనాలు తదితరాలను నిర్మించేందుకు కార్యాచరణ రూపొందించి పూర్తి చేస్తామని చెప్పారు.

## జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం ఎదుట ట్రస్మా ఆధ్వర్యంలో మహా ధర్నా




మంచిర్యాల బ్యూరో, అక్టోబర్ 04, ప్రజాపాలన :రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రైవేటు పాఠశాలల వ్యతిరేక విధానాలపై ట్రస్మా మంచిర్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం ఎదుట మహాదర్న నిర్వహించారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు కు వినతిపత్రం అందజేశారు.ఈ నిరసన కార్యక్రమాంలో ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు పాల్గొని మాట్లాడారు. గత 18 నెలలుగా కరోనా విపత్తు వలన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు , సిబ్బంది ఆర్థికంగా అనేక ఇబ్బందులతో చితికి పోయారని ఆవేదన వ్యక్తంచేశారు. మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా ప్రభుత్వ ఉపాధ్యాయులు ఇంటింటా తిరిగి ప్రైవేట్ పాఠశాలల్లో చదివే విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలకు మళ్లించుకుంటు న్నారని పేర్కొన్నారు. ప్రైవేటు పాఠశాలల నిర్వీర్యం ఐతే వేలాది ప్రైవేటు టీచర్ల కుటుంబాలు వీదిన పడుతాయని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రాపోలు విష్ణువర్ధన్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగు శ్రీకాంత్ రెడ్డి, జిల్లా కోశాధికారి సురభి శరత్ కుమార్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వొడ్నాల శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు దామెర్ల సిద్దయ్య, కస్తూరి పద్మ చరణ్, రాష్ట్ర నాయకులు కె. ప్రవీణ్ కుమార్, అఖిలేందర్ సింగ్, పట్టణ అధ్యక్షులు ఉస్మాన్ పాష, మహిళా సభ్యులు పూలమ్మ, సభిహ సుల్తానా, జహీరా ఖాతుం, శిరీష, సునీత, అన్ని మండలాల అధ్యక్ష కార్యదర్శులు జిల్లా నాయకుల తో పాటు జిల్లా నలుమూలల నుంచి వంద మంది కరస్పాండెంట్ లు పాల్గొన్నారు.

## నేటి జరిగే సడక్ బంద్ ను విజయవంతం చేయాలి



మంచిర్యాల బ్యూరో, అక్టోబర్ 04, ( కాగజ్ నగర్ ) ప్రజాపాలన :పోడు భూముల కు హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మంగళవారం అఖిలపక్షం అద్వర్యం లో కాగజ్ నగర్ లో తలపెట్టిన (సడక్ బంద్) రహాదారుల దిగ్బంధం విజయవంతం చేయాలని అఖిలపక్ష నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం కాగజ్ నగర్ లో స్థానిక విలేకరులతో అఖిల పక్ష నాయకులు మాట్లాడుతూ కేంద్ర బిజెపి, రాష్ట్ర తెరాసా ప్రభుత్వాలు పేసా, అటవీ హక్కులచట్టం సక్రమంగా అమలు చెయ్యని ఫలితంగా ఈ రోజు పోడు సాగు దారులు హక్కు పత్రాలు లేక ప్రభుత్వ పథకాలు రాక ఇబ్బంది పడుతున్నారు. ఈ రాష్ట్రంలో కెసిఆర్ ద్వంద వైఖరి ఫలితంగా పోడు సాగు దారుల ను ఫారెస్ట్ డిపార్ట్మెంట్ నిత్యం వేధింపులకు గురిచేస్తుంది అన్నారు. ఈ సమస్యను సివిల్ సమస్య గా మార్చి పోలీస్ వాళ్లు ఇన్వాల్వ్ అవుతూ నిత్యం వందలమంది రైతుల మీద అక్రమ కేసులు పెడుతున్నా రని దుయ్యబట్టారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని, పోడు సాగు దారుల పై ఉన్న కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. నేడు జరిగే సడక్ బంద్ లో రైతులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం ఉమ్మడి ఆదిలాబాదు పార్లమెంటు నియోజవర్గ అధ్యక్షులు గుల్లపెల్లి ఆనంద్, కాంగ్రెస్ పార్టీ కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ కో ఆర్డినేటర్ దాసరి వెంకటేష్, సిపిఎం పట్టణ కార్యదర్శి ముంజం అనంద్ పాల్గొన్నారు.




## ‘పెళ్లి సందడి’లో కొత్త సందడి ఎంత?



కరోనా కారణంగా కట్టడి చేయబడిన సినిమాలన్నీ కూడా పంజరంలో నుంచి బయటపడి రామచిలుకల్లా రయ్యిమంటూ థియేటర్ల వైపుకు దూసుకొస్తున్నాయి. దసరా పండుగ సందర్భంగా సందడి చేయాలనే పట్టుదలతో పరిగెత్తుకు వస్తున్నాయి. దసరా బరిలో ‘కొండ పొలం’ .. ‘వరుడు కావలెను’ .. ‘మహా సముద్రం’తో పాటు’ పెళ్లిసందడి’ సినిమా కూడా రంగంలోకి దిగుతోంది. ఈ సినిమాతో గౌరి రోణంకి దర్శకురాలిగా పరిచయం అవుతుంటే రాఘవేంద్రరావు దర్శకత్వ పర్యవేక్షణ చేశారు.శ్రీకాంత్ తనయుడు రోషన్ కథానాయకుడిగా నటించిన ఈ సినిమాతో కథనాయికగా శ్రీలీల పరిచయమవుతోంది. ఈ సినిమా నుంచి టీజర్ .. ట్రైలర్ .. సాంగ్స్ ను వరుసగా వదులుతూనే వస్తున్నారు. అయితే చిత్రీకరణపరంగా .. సన్నివేశాల పరంగా .. గతంలో వచ్చిన ‘పెళ్లి సందడి ఫ్లేవర్ ను తప్పించుకోలేక పోతోందనేది బయట వినిపిస్తున్న టాక్. ఫొటోగ్రఫీ .. కొరియోగ్రఫీలో తప్ప ఎక్కడా కొత్తదనం కనిపించడం లేదనేది సోషల్ మీడియాలో కనిపిస్తున్న కామెంట్. గతంలో వచ్చిన ‘పెళ్లిసందడి’ను మ్యూజికల్ హిట్ గా నిలబెట్టిన కీరవాణి – చంద్రబోస్ ఈ సినిమాకి కూడా కలిసి పనిచేశారు. దాంతో సంగీత సాహిత్యాల పరంగా కూడా అప్పటి ముద్రనే కనిపిస్తోందని అంటున్నారు.రాఘవేంద్రరావు .. శ్రీకాంత్ తో ‘పెళ్లి సందడి’ చేసినప్పటి రోజులు వేరు. అబ్బాయి మొహమాట పడటం .. అమ్మాయి సిగ్గుల మొగ్గకావడం .. ఒక వైపున మగపెళ్లివారి ఆడంబరాలు .. మరో వైపున ఆడపెళ్లివారి సంబరాలు .. మర్యాదలు .. ఆటపట్టించడాలు .. అలకలు .. బుజ్జగింపులు .. ఇలాంటివన్నీ అప్పట్లో ఆ సినిమాకి ఒక నిండుదనాన్ని తీసుకొచ్చాయి. కానీ ఇప్పటి పరిస్థితి వేరు .. ప్రేమకి అర్థం .. పెళ్లికి నిర్వచనం మారలేదుగానీ వాటిని తెరపై ఆవిష్కరించే విధానం పూర్తిగా మారిపోయింది. కలలో కనిపించే అమ్మాయికి కోసం కాలాన్ని ఖర్చు చేస్తూ కూర్చునే రోజులు పోయాయి. ఈ జనరేషన్ .. ప్రేమను కొత్త కోణంలో చూస్తోంది. పరికిణీలు .. ఓణీలు .. జడకుప్పెలు వేసుకున్న అమ్మాయిలను చూపించినా ఇటువైపు వాళ్లుగానీ .. అటువైపువాళ్లు గాని పరిచయం చేయని చుట్టాలు హఠాత్తుగా పెళ్లికి ఊడిపడి పాటలు పాడినా వాళ్లు అయోమయానికి లోనవుతారు. ఇప్పుడు ఏం చెప్పాలన్నా .. ఏం చేయాలన్నా చేతిలో స్మార్టు ఫోన్ ఉంది. కుదిరితే వాట్సాప్ .. వీలైతే వీడియో కాల్ అన్నట్టుగా మారిపోయింది పరిస్థితి. ప్రేమలో దాగుడుమూతల వ్యవహారానికి ఇప్పుడు తావేలేదు.ఇప్పుడు అలవాటులేనివి .. ఆచరణలో లేనివి చూపిస్తే యూత్ బోర్ ఫీలవుతుంది. ఈ మాత్రం దానికి ఈ సినిమా ఎందుకు? ఆ సినిమానే చూసేవాళ్లం కదా అంటారు. ఇది ఇంతవరకూ ఈ సినిమా నుంచి బయటకొచ్చిన అప్ డేట్లు చూసి జనం అనుకునే మాట. మరి అందుకు భిన్నంగా కొత్తగా ఏదైనా చూపించి ఉంటే మాత్రం తమ అభిప్రాయాలను వెనక్కి తీసుకోవలసిందే. ఆడియన్స్ ఆశించే కొత్తదనమే ఉంటే ఈ ‘పెళ్లిసంద%ణ%’లో వాళ్లు కూడా జాయిన్ అవుతారు. అప్పుడు మనం వద్దంటే మాత్రం వింటారా ఏంటి?

## ఫస్ట్ టైమ్ రిస్క్ లో జక్కన్న... ?



ఆయన అసలు పేరు రాజమౌళి. కానీ ఆయన వీర లెవల్ చెక్కుడుకు మురిసి విసిగిన జూనియర్ ఎన్టీయార్ ముద్దుగా జక్కన్న అని కొసరు పేరు పెట్టేసారు. అది స్టూడెంట్ నంబర్ వన్ టైమ్ లోనే జరిగిందని టాక్. అలా జక్కన్నగా మారి ఎన్నో చిత్రాలను వెండి తెర మీద యమ సోకుగా చెక్కేశారు. ఆయన కెరీర్ లో గట్టిగా పదిహేను సినిమాలు తీశారో లేదో తెలియదు కానీ సూపర్ క్రేజ్ ని మాత్రం సంపాదించుకున్నారు. ఎక్కడా ఫ్లాప్ ఊసు లేకుండా అన్నీ సూపర్ డూపర్ హిట్లే. కొట్టారు. ఇక బాహుబలి వన్ టూ మూవీస్ తో జక్కన్న ఖండాంతర కీర్తిని ఆర్జించారు. తనకు ఎక్కడా తిరుగేలేదని కూడా చాటుకున్నారు. చిన్న వయసులోనే పద్మశ్రీ అవార్డుని కూడా అందుకుని దూసుకుపోతున్నారు. ఒక విధంగా కోలీవుడ్ లో డైరెక్టర్ శంకర్ తగ్గిపోయాక సౌత్ ఇండియా నుంచి నంబర్ వన్ గా నిలిచి బాలీవుడ్ ని షేక్ చేస్తున్న ఏకైక దర్శకుడు రాజమౌళి అని చెప్పాలి.అటువంటి రాజమౌళి బాహుబలి తరువాత బాగా ఆలోచించి అద్భుతమైన కాంబోని సెట్ చేశారు. నిజానికి ఇది రేర్ కాంబో. టాలీవుడ్ లో ఎనభై తొంబై దశకంలో చూసుకుంటే అటు బాలయ్య ఇటు చిరూ పోటాపోటీగా సూపర్ స్టార్ డమ్ తో సాగుతూ వచ్చారు. ఈ ఇద్దరు స్టార్లను కలిపి మల్టీ స్టారర్ తీయాలని నాడు చాలా మంది ట్రై చేసినా ఎందుకో కుదరలేదు. అయితే వారి వారసులను మిక్స్ చేసి జక్కన్న టాలీవుడ్ కి సరికొత్త ఫీస్ట్ ని రెడీ చేసి పెట్టారు. అదే ట్రిపుల్ ఆర్.ఈ మూవీ మీద మొదట్లో మంచి అంచనాలు ఉన్నాయి. ఈ మూవీ స్టార్ట్ అయింది 2018 దసరా వేళ. అంటే ఇప్పటికి మూడేళ్ళ ముందు అన్న మాట. అయితే చిత్రమేంటి అంటే ఈ దసరాకు కూడా థియేటర్ల ముఖం చూడడంలేదు ట్రిపుల్ ఆర్. దానికి అనేక కారణాలు ఉన్నాయి. వాటికి మించి గత రెండేళ్ళుగా కరోనా విలయతాండవం వల్ల కూడా ఈ పాన్ ఇండియా మూవీ తెగ చికాకు పడిపోయింది. మొత్తానికి అన్ని కష్టాలు దాటుకుంటూ తీరం చేరినా ఇంకా థియేటర్లలో బొమ్మ పడడంలేదు. దానికి ఏపీలో టికెట్ల రేటింగ్ కథ ఒక సమస్య అయితే దేశవ్యాప్తంగా థియేటర్లు పూర్తి స్థాయిలో తెరచుకోకపోవడం మరో బాధ. ఇక కోవిడ్ మూడవ దశ హెచ్చరికలు ఉండనే ఉన్నాయి.ఇవన్నీ ఇలా ఉంటే ట్రిపుల్ ఆర్ మొదట్లో మూడు వందల కోట్ల బడ్జెట్ అనుకుంటే అదిపుడు ఇంకా ఎక్కువ బడ్జెట్ అయింది అంటున్నారు. బొమ్మను తీసి దాచుకుంటే సుఖం లేదు. అలాగని రిలీజ్ చేయడానికి పరిస్థితులు బాలేదు. అందుకే సంక్రాంతి అంటున్నారు. అయితే సంక్రాంతికి ట్రిపుల్ ఆర్ సోలోగా రావడంలేదు. అపుడు కూడా చాలా మూవీస్ తో పోటీ ఉంటుంది. బాలీవుడ్ లో అదే సీన్ ఉంది. అలాగని సంక్రాంతిని వదిలేస్తే సమ్మర్ కి వెళ్తుంది. అపుడు కూడా దేశంలో కరోనా పరిస్థితులు ఎలా ఉంటాయో ఎవరూ చెప్పలేరు. మొత్తానికి ట్రిపుల్ ఆర్ కాదు కానీ జక్కన ఫస్ట్ టైమ్ తన కెరీర్ లో రిస్క్ చేస్తున్నట్లే ఉంది. ఈ బొమ్మ హిట్ అయినా బ్లాక్ బస్టర్ కావాలన్నా బాహుబలి రికార్డ్స్ బ్రేక్ చేయాలన్నా సంక్రాంతి రిలీజ్ సరైనది కాదు అలాగని సమ్మర్ కి వచ్చినా లాభాలు గూబల్లోకి వచ్చి నష్టాలుగా మారుతాయి. మొత్తానికి జక్కన్నకు ట్రిపుల్ ఆర్ ఏ రకమైన్ రిజల్ట్ ఇస్తుందో చూడాల్సిందే.

## నాగార్జున గారిని చూసే రాసుకున్నా: కృష్ణవంశీ



కింగ్ నాగార్జున, టబు నటించిన “నిన్నే పెళ్లాడతా” చిత్రం సూపర్ హిట్ అయ్యి సంచలనం సృష్టించిన విషయం విదితమే. అయితే ఈ చిత్రం విడుదలై నేటికి పాతికేళ్లు అయింది. మరి ఈ సందర్భంగా ఈ సినిమా దర్శకుడు కృష్ణవంశీ సినిమా గురించి చెప్పిన విశేషాలు ఏమిటో చూద్దాం. ‘నిన్నే పెళ్లాడతా’ చిత్రంలో నాగార్జునగారు చాలా సహజంగా నటించారు. కారణం.. ఒక్కటే.. ఆయన బయట ఎలా ఉంటారో సినిమాలోనూ అలాగే ఉంటారు.నేను రియల్ లైఫ్ లో ఆయన ఎలా ఉంటారో గమనించి.. సినిమాలో నాగార్జున గారి పాత్రను డిజైన్ చేసుకున్నాను. అందుకే సినిమా చాలా బాగా వచ్చింది. ఇక ఈ చిత్రం భారీ విజయాన్ని సాధించడానికి మరో కారణం.. ‘సిరివెన్నెల’ సీతారామశాస్త్రిగారు. ‘నా మొగుడు రామ్‌ప్యారి’ అనే పాటని మినహా మిగిలిన అన్ని పాటల్ని గురువుగారే తనదైన శైలిలో అద్భుతంగా రాసి సినిమాకి ప్రాణం పోశారు’ అంటూ చెప్పుకొచ్చారు.

## ‘సలార్’ లో ఖిలాడి బ్యూటీ..?



యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ – ‘కేజీయఫ్’ ఫేమ్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్ లో రూపొందుతున్న భారీ యాక్షన్ ఎంటర్టైనర్ “సలార్”. హొంబలే ఫిలింస్ బ్యానర్ పై విజయ్ కిరగందూర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇందులో ప్రభాస్ సరసన శృతి హాసన్ హీరోయిన్ గా నటిస్తోంది. పాన్ ఇండియా స్థాయిలో స్టార్ క్యాస్టింగ్ – అత్యున్నత సాంకేతిక పరిజ్ఞానంతో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో సెకండ్ హీరోయిన్ పాత్రకు అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ‘సలార్’ సినిమాలో సెకండ్ హీరోయిన్ గా ముద్దుగుమ్మ మీనాక్షి చౌదరి ని ఎంపిక చేశారని టాక్ వినిపిస్తోంది. ఒకటీ అర మ్యూజిక్ వీడియోస్ చేసిన మీనాక్షి.. ఇటీవలే విడుదలైన ‘ఇచ్చట వాహనములు నిలుపరాదు’ సినిమాతో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది. అక్కినేని హీరో సుశాంత్ తో కలిసి రొమాన్స్ చేసిన ఈ బ్యూటీ.. ఆ సినిమా రిలీజ్ అవ్వకముందే అందరి దృష్టిని ఆకర్షించి క్రేజీ ఆఫర్ అందుకుంది. మాస్ మహారాజా రవితేజ తో జోడీ కట్టే ఛాన్స్ కొట్టేసింది.‘రాక్షసుడు’ ఫేమ్ రమేష్ వర్మ దర్శకత్వంలో రవితేజ హీరోగా ‘ఖిలాడి’ అనే హై వోల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్ తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రంలో డింపుల్ హయాతి ఒక హీరోయిన్ కాగా.. మరో హీరోయిన్ గా మీనాక్షి చౌదరి నటిస్తోంది. ఇప్పటికే షూటింగ్ జరుపుకున్న ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది. ఈ మూవీ రిలీజ్ కాకముందే ఈ హర్యానా బ్యూటీ.. ఇప్పుడు డార్లింగ్ ప్రభాస్ సినిమాలో నటించే అవకాశం దక్కించుకుందని ప్రచారం జరుగుతోంది. ఇదే కనుక నిజమైతే అమ్మడి కెరీర్ లో ఇదొక టర్నింగ్ పాయింట్ అవుతుంది. దీని మీద క్లారిటీ రావాలంటే అధికారిక ప్రకటన వచ్చే వరకు ఆగాల్సిందే. కాగా పాన్ ఇండియా స్టార్ – డైరెక్టర్ కలిసి వర్క్ చేస్తున్న ‘సలార్’ మూవీపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే విడుదలైన ప్రభాస్ ఫస్ట్ లుక్ కు విశేష స్పందన లభించింది. గ్యాంగ్ స్టర్ తరహా లుక్ లో ప్రభాస్ మోస్ట్ వైలెంట్ గా కనిపించి ఆకట్టుకున్నాడు. అక్టోబర్ 23న డార్లింగ్ పుట్టినరోజు కావడంతో మరో న్యూ అప్డేట్ వస్తుందని అభిమానులు ఆశిస్తున్నారు. మరి మేకర్స్ మరో సర్ప్రైజ్ ప్లాన్ చేస్తారేమో లేదో చూడాలి. రవి బస్రూర్ సంగీతం సమకూరుస్తున్న ఈ చిత్రం వచ్చే ఏడాది ద్వితీయార్థంలో ప్రేక్షకుల ముందుకు రానుంది.

## డ్రగ్స్ కేసులో ఆ హీరోయిన్స్ కూడా.. ?




బాలీవుడ్ సూపర్ స్టార్ షారుఖ్ ఖాన్ కొడుకు ఆర్యన్ ఖాన్ లండన్ లో సెవెన్ వోక్స్ లో అలాగే యూనివర్శిటి ఆఫ్ సౌత్ కాలిఫోర్నియా విశ్వవిద్యాలయంలో విద్యను పూర్తి చేశాడు. కానీ ముంబైలో సముద్రం మధ్యలో ఓ క్రూయిజ్ షిప్‌లో డ్రగ్స్ లో మునిగితేలుతూ నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో అధికారులకు చిక్కాడు. పోలీసులు ఈ సూపర్ స్టార్ కుమారుడిని అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నారు .అయితే షారుక్ ఖాన్ కొడుకు డ్రగ్స్ కేసులో అరెస్ట్ కావడం అనే వార్త బాలీవుడ్ లో ఒక సంచలనం అయింది. ఇక ఈ క్రమంలో ఆర్యన్ ఫోన్ ను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఐతే, ఆర్యన్ కాల్స్ డేటాను, చాట్స్ ను పరిశీలిస్తే.. కొంతమంది యంగ్ హీరోయిన్స్ కి కూడా డ్రగ్స్ కేసులో లింక్స్ ఉన్నాయని బాలీవుడ్ లో రూమర్స్ వినిపిస్తున్నాయి. మరి ఈ రూమర్స్ లో ఎంతవరకు నిజం ఉందో చూడాలి.






Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part ‘A’), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989